జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 147 | హైదరాబాద్, మార్చి 20 ఆదివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# భూ విక్రయాలు కొత్త పుంతలు..!

హైదరాబాద్, మార్చి 19 :గ్రామీణ ప్రాంతాల్లో భూ విక్రయాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఇటీవల కాలంలో పల్లె భూములపై ఔత్సాహికులు ఎక్కువ ఆసక్తి చూపుతుండటంతో భూ క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. దీంతో రియల్ వ్యాపారం ఊపందుకుంది. కరోనా ప్రభావంతో నగరాలు, జిల్లా కేంద్రా ల్లో నివసిస్తున్న మధ్యతరగతి, ఉన్నత వర్గాల జీవన శైలిలో మార్పు తెచ్చింది. స్వచ్ఛమైన పల్లె వాతావరణంలో వారానికొక్క రోజైనా గడపాలన్న ఆకాంక్షను రెట్టింపు చేసింది. ఫైనాన్స్, ఇతర రంగాల్లో కంటే భూములపైనే పెట్టుబడులు పెట్టేలా ఆలోచనా సరళిని మార్చేసింది. 'ధరణి' సమస్య కూడా తోడు కావడంతో వెంచర్లు, విల్లాల కొనుగోళ్లకు బ్రేక్ పడింది. నాలుగైదు గుంటలైనా సరే.. ఫాంల్యాండ్‌పైనే మక్కువ చూపుతున్నారు. ప్రస్తుతం ధరణి వెబ్‌సైట్ ద్వారా వ్యవసాయ భూములకే రిజిస్ట్రేషన్ అవుతోంది. ఈ క్రమంలో గుంటల భూముల లెక్కన అమ్మడం సులభమని రియల్ వ్యాపారులు భావిస్తున్నారు. మూడు గుంటల భూమికి తగ్గకుండా 363 గజాల స్థలంగా పరిగణించి మార్కెట్లో ఫాంహౌస్‌ల కోసం విక్రయిస్తున్నారు. రెండేళ్ల క్రితం నుంచి తహసీల్దార్ కార్యాలయంలో ధరణి ద్వారా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో ఇప్పటి వరకు 1,045 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. ఇందులో 3 నుంచి 10 గుంటల వరకు 60 శాతం మేర భూ విక్రయాలు జరిగాయి. మిగతా 40 శాతం భూములను వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఫాంహౌస్‌ల (మిగతా 2లో..)

## జపాన్ ప్రధాని ఫుమియో కిషిడాతో
# భారత ప్రధాని మోడీ భేటీ..



ఢిల్లీ: ద్వైపాక్షిక ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో సహా పలు అంశాలపై జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిడాతో ప్రధాని నరేంద్ర మోడీ శనివారం అర్థవంతమైన చర్చలు జరిపారు. ఈమేరకు భారత ప్రధాన మంత్రి కార్యాలయం ట్వీట్ చేస్తూ, ప్రధాని మోడీ జపాన్‌తో స్నేహాన్ని బలోపేతం చేస్తున్నారు. ఢిల్లీలో ప్రధాని మోడీ, కిషిదా మధ్య రసవత్తరమైన చర్చలు జరిగాయి. ఇరు దేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు నేతలు చర్చించారని పేర్కొంది.విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చీ మాట్లాడుతూ మోడీ, కిషిదాల మధ్య జరిగిన చర్చల ఎజెండాలో బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలతోపాటు పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ప్రాంతీయ, ప్రపంచ అంశాలు కూడా ఉన్నాయని తెలిపారు. 14వ భారత్ జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని నరేంద్ర మోడీ, జపాన్ ప్రధాని కిషిడా హాజరయ్యారు. బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలతో పాటు, చర్చల ఎజెండాలో పరస్పర ప్రయోజనాలు ఉన్నాయని బాగ్చి తెలిపారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మీడియా సలహా ప్రకారం, జపాన్ ప్రధాని ఆదివారం ఉదయం 8 గంటలకు ఇక్కడి నుండి బయలుదేరుతారు.

## తెలంగాణ సాయుధ పోరాట
# యోధురాలు మల్లు స్వరాజ్యం కన్నుమూత



హైదరాబాద్: సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం (91) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె బంజారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి 7.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. (మిగతా 2లో..)

# కేంద్రంతో అమీతుమీకి కేసీఆర్ సిద్ధం..
## ఈ నెల 21న టీఆర్ఎస్ విస్తృతస్థాయి భేటీ.. అదే రోజు ఢిల్లీకి కేసీఆర్ బృందం



హైదరాబాద్: రాష్ట్రంలో యాసంగి వరి ధాన్యాన్ని కేంద్రప్రభుత్వం ఖచ్చితంగా కొనుగోలు చేయాలంటూ టీఆర్ఎస్ సర్కార్ సమర శంఖం పూరించింది. ఈ క్రమంలో గల్లీ నుంచి ఢిల్లీ దాకా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర మంత్రులను, అవసరమైతే ప్రధానిని కలిసి డిమాండ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 21న సోమవారం ఉదయం 11.30 గంటలకు తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ సమావేశానికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్‌ల అధ్యక్షులు, రైతు బంధు సమితుల జిల్లా అధ్యక్షులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించనున్న ఈ సమావేశంలో కేంద్రంపై ప్రత్యేక్ష సమరానికి రూపకల్పన చేయనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో యాసంగి వరిధాన్యాన్ని కేంద్రప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు, ఆందోళనలు, నిరసనలు చేపట్టేందుకు ఈ సమావేశంలో ప్రణాళిక రూపొందించనున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఆందోళన కార్యక్రమాలకు అనుగుణంగా లోక్ సభలో, రాజ్యసభలో టీఆర్ఎస్ ఎంపీలు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు.పంజాబ్ రాష్ట్రానికి చెందిన వరి ధాన్యాన్ని 100 శాతం కేంద్ర ప్రభుత్వం సేకరిస్తున్నందున, తెలంగాణ వరి ధాన్యాన్ని కూడా పంజాబ్ తరహాలో 100 శాతం ఎఫ్‌సీఐ సేకరించాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు సీఎం కేసీఆర్ నిర్ణయించారు. తెలంగాణ రైతుల జీవన్మరణ సమస్య అయిన వరి ధాన్యం కొనుగోలుపై ఈ దఫా పోరాటాలకు టీఆర్ఎస్ పార్టీ సిద్ధం అవుతోంది. రాష్ట్రంలో యాసంగి వరి ధాన్యాన్ని కేంద్రప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనల కార్యక్రమాలు ఉధృతం చేసేలా ఈ సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారు సీఎం కేసీఆర్. మీటింగ్ తర్వాత అదే రోజున ముఖ్యమంత్రి, మంత్రుల బృందం ఢిల్లీ బయలుదేరి వెళ్లనుంది. ధాన్యం కొనుగోళ్ళ మీద కేంద్ర మంత్రులను, అవసరమైతే ప్రధానిని కలిసి డిమాండ్ చేయనున్నారు. శనివారం సీఎం కేసీఆర్ అందుబాటులో ఉన్న మంత్రులతో అత్యవసర సమావేశం నిర్వహించిన అనంతరం ఈ ప్రకటన చేశారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులతో పాటు సీఎస్ సోమేశ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.



జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

# ఏప్రిల్ 11 పూలే జయంతి రోజున ప్రారంభం కానున్న..

# "మీలో ఎవరు బహుజన లెజెండ్ ..?

# "ప్రశ్న మాది - లక్ష మీది" కార్యక్రమం

### పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి, మాస్టర్ కీ ఛానల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక బహుజన కార్యక్రమం




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :బహుజనుల నాయకుల జీవిత చరిత్రలు బహుజనులందరికీ తెలియజేయాలనే సత్సంకల్పంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి మరియు మాస్టర్ కీ టీవీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి రోజున "మీలో ఎవరు బహుజన లెజెండ్ ..?ప్రశ్న మాది - లక్ష మీది"అనే కార్యకమాన్ని హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్యామ్ సుందర్.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం ను రెండు తెలుగు రాష్ట్రాలలోని 42 పార్లమెంట్ ఏరియాల్లో నిర్వహిస్తున్నామని, ఆయా పార్లమెంట్ పరిధిలోగల విద్యావేత్తలకు, సామాజిక కార్యకర్తలకు, రాజకీయ నాయకులకు , వ్యాపారవేత్తలకు ఈ ప్రోగ్రాం నిర్వాహణకు ఏర్పాటు చేయబోయే కమిటీల్లో భాగస్వామ్యం కల్పిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్నవారికి అందరికీ ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్లమెంట్ పరిధిలోగల అన్ని మండలాలనుండి ఒక్కొక్క మండలం నుండి కనీసం ఇద్దరు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని. చదువుతో, వయసుతో సంబంధం లేకుండా స్త్రీ పురుష బేధం లేకుండా కులమతాలకు అతీతంగా వీలయినంత ఎక్కువమంది పాల్గొనేలా చేయాలనుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ పార్లమెంట్ ఏరియా పరిధుల్లో నిర్వహించే ఈ ప్రోగ్రాం లో 25 ప్రశ్నలుంటాయని. ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పిన వారికి ఒక వేయి రూపాయలు ఇవ్వడం జరుగుతుందని. అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పిన వారికి లక్ష రూపాయలను బహుమతిగా అందచేయడంతో పాటు బహుజన లెజెండ్ అవార్డ్ అందజేయబడునని పేర్కొన్నారు. బహుజనుల చరిత్ర ( ఓసీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ల ) ను అనగా గౌతమ బుద్ధ, ఫూలే, సావిత్రి బాయి ఫూలే, అంబేడ్కర్, పెరియార్, కాన్షిరాం, జాషువా, భాగ్యారెడ్డి వర్మ, కుసుమ ధర్మన్న, ఎస్ ఆర్ శంకరన్, బీ పీ మండల్, షేక్ ఫాతిమా, సురవరం ప్రతాప రెడ్డి, త్రిపురనేని రామస్వామి చౌదరి, రఘుపతి వెంకటరత్నం నాయుడు లాంటి వారు ఎవరో తెలియని వాళ్లు నేటికీ సమాజంలో ఉన్నారన్నారు. ఈ మధ్యకాలంలో కొందరు విద్యావంతులు, రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. బహుజన సామాజిక స్ఫూర్తి దాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడం వల్ల భావి తరాలకు స్పూర్తితో పాటు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాల్లోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ దేశాభివృద్ధిని కోరుకునే ప్రతి విద్యావేత్త, రాజకీయనాయకుడు , వ్యాపారవేత్త, సినీ నటీనటులు, రచయిత, కళాకారుడు, సామాజిక కార్యకర్త వీలయినతమేరకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, అదేవిధంగా వీలయినంత వరకు స్పాన్సర్షిప్ ను అందించి కార్యక్రమం విజయవంతం కావడంలో భాగస్వాములు కావాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇనుగాల భీం రావ్,నేరెళ్ల కోటేశ్వరరావు,ప్రొఫెసర్ రవిప్రసాద్,వశపాక నర్సింహ, కుసుమ భోగరాజు తదితరులు పాల్గొన్నారు.



భరత్ విద్యాసంస్థలలో జరుగుతున్న ఫేర్వెల్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ గారికి బోకేతో స్వాగతం పలికిన సీనియర్ జర్నలిస్టు GV కుమారుడు చైతన్య

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)



మల్లు స్వరాజ్యం అంత్యక్రియలు ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరుగుతాయని సీపీఎం నల్గొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఎనిమిది దశాబ్దాల కింద ఎర్రజెండాతో పెనవేసుకున్న ఆమె జీవితం కడవరకూ పోరాట స్ఫూర్తితోనే కొనసాగింది. ప్రస్తుత సూర్యాపేట జిల్లాలోని కర్విరాల కొత్తగూడెంలో ఓ భూస్వామ్య కుటుంబంలో ఆమె 1931లో ఆమె జన్మించారు. ఐదో తరగతి వరకే చదువుకున్న స్వరాజ్యం.. తన సోదరుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి అడుగుజాడల్లో పోరాట పంథాలోకి వచ్చారు. 1941లో తొలిసారి ఆంధ్ర మహిళా సభ పిలుపుతో గ్రామంలోని వివిధ కులాల ప్రజలకు బియ్యం పంపిణీ చేశారు. ఆనాటి సామాజిక కట్టుబాట్లను ధిక్కరిస్తూ పలు వర్గాల పీడిత ప్రజలకు మద్దతుగా నిలిచే సమయంలో తన తల్లి భీమిరెడ్డి చొక్కమ్మ అండగా నిలవడంతో ఇక తను వెనక్కి తిరిగిచూడలేదు. 1945-48 మధ్య మహోజ్వలంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ చేతబట్టి ఎందరో మహిళలకు ప్రేరణగా నిలిచారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రజల్ని కదిలించేలా సభలు నిర్వహించేవారు. ఆనాటి రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా బతుకమ్మ పాటలతో ఉద్రూతలూగించే ఉపన్యాసాలతో మహిళల్ని చైతన్యపరచడంలో కీలక పాత్ర పోషించారు. సాయుధ పోరాట కాలంలో మల్లు స్వరాజ్యంతో పాటు మూడువందల మంది మహిళలు మేజర్ జైపాల్ సింగ్ ఆధ్వర్యంలో సాయుధ శిక్షణ పొందారు. 75 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రజాప్రస్థానంలో ఆమె రెండు సార్లు(1978, 1983 లలో) తుంగతుర్తి శాసనసభ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అఖిల భారత మహిళా సంఘం (ఐద్వా) నాయకురాలిగా అనేక మహిళా సమస్యలపై పోరాటాలు చేశారు.

## భూ విక్రయాలు కొత్త పుంతలు..!

(మొదటి పేజీ తరువాయి)

కోసం కొనుగోలు చేశారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో మధ్య తరగతి వర్గాలు వీటి నిర్మాణాలకు ఆసక్తి కనబరుస్తున్నారు. వ్యవసాయ భూమిని నివాసయోగ్య స్థలంగా మార్చేందుకు అనేక నిబంధనలు అడ్డొస్తున్నాయి. గతంలో టౌన్‌ప్లానింగ్, గ్రామ పంచాయతీల అనుమతితో ఇష్టానుసారంగా విల్లాలు, లేఅవుట్లు, వెంచర్లు చేసి ప్లాట్లుగా విక్రయించేవారు. ఇప్పుడు అలా చేయాలంటే రిజిస్ట్రేషన్ సమస్య ఉత్పన్నమవుతోంది. వ్యవసాయ భూమి ని మొదటగా రెసిడెన్షియల్ స్థలంగా మార్పు చేయాలి. అప్పుడు ఎల్‌ఆర్‌ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం)కు పన్ను చెల్లించాలి. ఆ తర్వాతనే రిజిస్ట్రేషన్ చేసేందుకు అనుమతి లభిస్తోంది. దీంతో రియల్ వ్యాపారులు ప్లాట్లను ఫాంల్యాండ్‌గా మార్చి విక్రయాలు కొనసాగిస్తున్నారు. దీంతో ఖర్చు లేకుండానే ఆదాయం వస్తోందని అంటున్నారు. రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి, నల్లగొండ, వికారాబాద్, సంగారెడ్డి.. ఇలా అన్ని జిల్లాల్లో వ్యవసాయ భూముల కొనుగోళ్లకు పట్నం వాసులు ముందుకొస్తున్నారు. శని, ఆదివారాల్లో పల్లెలు కార్లతో కళకళలాడుతున్నాయి. హైదరాబాద్ నుంచి 200 కిలోమీటర్ల దూరమైనా ఎకరం భూమి ధర రూ.25 లక్షలు, తారు రోడ్డును ఆనుకుని ఉంటే ఎకరం ధర రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు ధర పలుకుతోంది.

## మున్సిపల్ అధికారుల అలసత్వం

### పాడై పోతున్నా వాహనాలు



బెల్లంపల్లి మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మునిసిపల్ అధికారులు పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు, పనిచేసే విధంగా వాహనాలు కొంటున్నారు కానీ వాటిని పని చేయించడంలో నూ, మరమ్మతులు చేయడంలోనూ, వాటిని వాడుకోవడం లోనూ, శ్రద్ధ చూపడం లేదనేది ఈ సంఘటనతోనే తెలుస్తుంది.ఇటీవల బెల్లంపల్లి మున్సిపాలిటీ కి వివిధ వార్డుల్లో చెత్తను తొలగించడానికి మరియు ఎత్తుపల్లాలను చదును చేయడానికి కొనుగోలు చేసిన ట్రాక్టర్ ను బెల్లంపల్లి బస్టాండ్ ప్రాంగణములో వదిలివేయడం దేనికి సంకేతం అధికారులకే తెలియాలి. ఇటీవల జరిగిన సమ్మక్క ,సారలమ్మ, జాతర కోసమై బస్టాండు చుట్టుప్రక్కల చదును చేసేందుకు తెప్పించి, ఆగిపోవడంతో అక్కడే వదిలి పెట్టి పోయారు, నెల రోజులు గడుస్తున్న దాన్ని కార్యాలయానికి తీసుకు రాలేకపోవటం వల్ల రాత్రింబవళ్ళు అక్కడే ఉండటం వల్ల దొంగలు దాని విడి భాగాలను విప్పుకొని పోయే ప్రమాదముందని, లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన ట్రాక్టరు ఆ పరిస్థితుల్లో ఉండడం అధికారుల చిత్తశుద్ధినీ తెలియజేస్తుంది.

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్ ) నియోజక వర్గ కన్వీనర్ గా దేశబత్తు ల దేసబతుల చెంచయ్య నియామకం




మార్చి, 19 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్ ) కొవ్వూరు నియోజక వర్గ కన్వీనర్ గా దేశబత్తుల చెంచయ్య నియమితులు అయ్యారు. ఈ మేరకు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ మట్ట వీర బాబు గౌడ్, దేశబత్తుల చెంచయ్య ను కొవ్వూరు నియోజక వర్గ కన్వీనర్ గా నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. దేశబత్తుల చెంచయ్య నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## సంఘసేవకురాలు, లోక్ జనశక్తి నేత మేకల విజయలక్ష్మి కి మహిళా కౌముది పురస్కారం



హైదరాబాద్ : ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ అయిన సాహితీ కళాసేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రముఖ సంఘసేవకురాలు, లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల విజయలక్ష్మి కి మహిళా కౌముది పురస్కారాన్ని అందుకున్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు స్వప్న ఉల్లేందుల నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ బహద్దూర్ లింగారెడ్డి, న్యూమరాలజిస్ట్ దైవజ్ఞ శర్మ, గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి గిడుగు లక్ష్మికాంతి, సాహితీవేత్త శశిబాల తదితరులు మేకల విజయలక్ష్మిని ఘనంగా సన్మానించి శాలువాతో మహిళా కౌముది పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు వంశీ కృష్ణ, కొండా మోహన్, కేవీ ప్రభాకర్ రావు, అనూహ్య రెడ్డి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలి

### బ్యాంకు అధికారులకు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ విజ్ఞప్తి



బెల్లంపల్లి మార్చి 19 ఇది ప్రజా పాలన ప్రతినిధి: రోజుకు రోజుకు జరుగుతున్న కొత్త తరహా బ్యాంకు దొంగతనాలకు మరియు ఇతరత్రా మోసాలకు చెక్ పెట్టేందుకు బ్యాంకు అధికారులు పోలీసుల సూచనలు పాటించి అప్రమత్తంగా ఉండాలని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే, జగదీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దక్కన్ గ్రామీణ బ్యాంక్, ఎస్ బి ఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, కోపరేటివ్ బ్యాంక్, రేచిని లోని దక్కన్ గ్రామీణ బ్యాంకు లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి లోటుపాట్లను గమనించి అధికారులకు పలు సూచనలు చేశారు. బ్యాంకు లోపలి భాగంతో పాటు బయట కూడా సీసీ కెమెరాలు తప్పక అమర్చుకోవాలని, వాటి పనితీరు పై కూడా ప్రతిరోజు పర్యవేక్షించాలని, బ్యాంకు పరిధిలో సెక్యూరిటీ గార్డు ను, లేదా పర్యవేక్షకుడిని ఏర్పాటు చేసుకోవాలని, అనుమానిత వ్యక్తులు ఆ ప్రాంతంలో తిరిగినట్లు కనబడినా, అత్యవసర సమయాల్లో తమ పోలీసు శాఖ వారికి సమాచారం అందించాలని తెలిపారు, అదేవిధంగా సెక్యూరిటీ అలారం పైన కూడా దృష్టి పెట్టాలని అది పనిచేసే విధంగా చూడాలని కోరారు, ప్రతిరోజు అర్ధరాత్రి సమయంలో తమ పోలీసు సిబ్బంది కూడా వచ్చి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అట్టి తనిఖీ సమయంలో సెక్యూరిటీ గార్డు అక్కడ అందుబాటులో ఉండాలని, లేనిపక్షంలో మరుసటి రోజున బ్యాంకు సిబ్బంది తెలియజేయాలని అన్నారు. పోలీసు శాఖ వారి సూచనలను, నిబంధనలు, తప్పకుండా పాటించి తమకు సహకరించాలని బ్యాంకు సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ జగదీష్ తో పాటు తాండూర్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ , పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను సన్మానించిన ఫీల్డ్ అసిస్టెంట్లు



బెల్లంపల్లి మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్లను మళ్లీ విధుల్లోకి తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం మేరకు, అందుకు సహకరించిన ఎమ్మెల్యేలకు కృతజ్ఞతగా శనివారం బెల్లంపల్లి నియోజకవర్గంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## మార్చ్ 26న హైదరాబాదులో మద్దెల శివ కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం



కొత్తగూడెం , 19 మార్చ్, (ప్రజాపాలన ప్రతినిధి) కొత్తగూడెం కళామతల్లి ముద్దుబిడ్డ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు కవి సినీ గీత రచయిత సమాజసేవకులు , గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ మద్దెల శివ కుమార్ కుఅత్యంత ప్రతిష్ఠాత్మక ర అమెరికన్ సంస్థలు అయిన హోలీ స్పిరిట్ యూనివర్సిటీ మరియు డే స్ప్రింగ్ యూనివర్సిటీ లు సంయుక్తంగా 26 03 2022 వ తేదీన హైదరాబాద్ లో పబ్లిక్ గార్డెన్స్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయనున్నారు,ద స్వేర్ రీచ్ సొసైటీ వ్యవస్థాపక డైరెక్టర్ పాస్టర్ అబ్రహం లింకన్ నేతృత్వంలో ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. గత 30 సంవత్సరాలుగా కళారంగం సాహిత్య రంగం సాంస్కృతిక రంగం దళిత చైతన్య సేవా రంగం సామాజిక సేవా రంగం ఆధ్యాత్మిక రంగాలలో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి మద్దెల బహుముఖ ప్రజ్ఞాశాలి గా ఈ సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గాను ఈ ప్రతిష్టాత్మక ర గౌరవ డాక్టరేట్ ను మద్దెల కు ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా మద్దెల హర్షం ప్రకటిస్తూ తన ప్రతిభాపాటవాలతోగిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును జాతీయ అవార్డు తో పాటు ఎన్నో రాష్ట్రస్థాయి అవార్డులను కైవసం చేసుకున్న తనకు ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారం రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కలెక్టర్ కావాలని ఐఎస్ రాయడం జరిగిందని డాక్టర్ కావాలని ఎంబీబీఎస్‌రాయడం జరిగిందని కానీ ఎంత మంది నీ డాక్టర్స్ గాను, ఐఏఎస్ లు గాను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని మద్దెల చెప్పుకొచ్చారు. ఈ గౌరవ డాక్టరేట్ ను పొందడం తన సేవా జీవితానికి సార్థకత గానుధన్యత గా ను భావిస్తున్నానని మద్దెల ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్టాత్మక ర గౌరవ డాక్టరేట్ మద్దెల కు రావడం పట్ల కళా రంగం సాహిత్య రంగం సాంస్కృతిక రంగం విద్యారంగందళిత బహుజన రంగం మహిళా రంగం విద్యార్థి రంగం రాజకీయ రంగం ఆధ్యాత్మిక రంగం అభ్యుదయవాదులు అంబేద్కర్ వాదులు విద్యావేత్తలు ప్రజా ప్రతినిధులు మొదలగు పలువురు హర్షం ప్రకటిస్తున్నారు.

## సిగ్నల్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేయాలి



హైదర్ నగర్ 19 మార్చి ప్రజాపాలన ప్రతినిధి: హైదర్ నగర్ మెయిన్ రోడ్ చౌరస్తాలో కొత్తగా ఏర్పాటు చేసిన సిగ్నల్ వద్ద సీసీ కెమెరా తో పాటుగా ఒక కానిస్టేబుల్ ని కూడా ఏర్పాటు చేయాలని 40 సెకండ్లు డ్యూరేషన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ట్రాఫిక్ ఏ సి పి వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం కూకట్పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్ సిఐటియు మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బాలు స్థానిక సిపిఎం నాయకులు శ్రీను మహేష్ తదితరులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ కొత్తగా ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం వలన వాహనదారులు సిగ్నల్ పడగానే ఆగకుండా వెళ్తున్నారని దీంతో చాలా ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నాయని కావున వెంటనే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కానిస్టేబుల్ ని పెట్టాలని డిమాండ్ చేశారు మరియు సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని అలాగే రోడ్డు దాటడానికి 40 సెకండ్లో డ్యూరేషన్ పెంచాలని డిమాండ్ చేశారు దీంతో స్పందించిన ట్రాఫిక్ ఏ సి పి వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# సంక్షేమం లో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం

## టీ.ఆర్.ఎస్ సర్కారు లో అన్ని వర్గాలకు పెద్దపీట: ఎంపీ నామా నాగేశ్వరరావు



మధిర మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండల మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు పలు కార్యక్రమాల్లో భాగంగా ముందుగా క్లబ్ ఆవరణలో 2రాష్ట్రాల సాంఘిక పౌరాణిక జానపద నాటకాల్లో భాగంగా రెండో రోజున ముఖ్యఅతిథి పార్లమెంటు సభ్యుడు నామా నాగేశ్వరరావు పాల్గొని కళాకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం ఎప్పుడుఅండగా ఉంటుందని మీరు ఎప్పుడు ఏది కోరితే నేను మీకు అండగా ఉంటానని మీరు ధైర్యంగా ఉండాలని కళలపట్ల ఎక్కువ చొరవ చూడాలని వారు తెలిపారు అనంతరం మీడియా మిత్రుడు మక్కెన నాగేశ్వ రావు వారి తల్లికి చిత్రపటానికి పూలమాలవేసి నాగేశ్వరరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరావు అనంతరం ప్రత్యేక రాష్ట్రంలో మారిన పల్లెల రూపురేఖలు టీ.ఆర్.ఎస్ ప్రభుత్వం లోనే మధిర నియోజకవర్గ అభివృద్ధి.టీ.ఆర్.ఎస్ లోక్ సభాపక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలసి మధిర లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ నామ మూడు రైతు వేదికలు సహా సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం. భారీ కాన్వాయ్ తో మధిర మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎంపీ నామ, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల నుండి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని టీ.ఆర్.ఎస్ లోక్ సభాపక్ష నేత, పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం నాడు మధిర మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనులను జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలసి ఆయన ప్రారంభించారు. ముందుగా మధిర పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు మరియు మడుపల్లి లో ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన రైతు వేదికలను ప్రారంభించారు అలానే మధిర మండలం రాయపట్నం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు వేదిక మరియు సీసీ రోడ్డును అలానే ఇల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను, సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ టీ.ఆర్.ఎస్ సర్కారు లో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు పెద్దపీట వేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత పల్లె ప్రగతి తో గ్రామాల్లో వైకుంఠ దామాలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు లాంటి ఎన్నో విప్లవాత్మకమైన పథకాలతో పల్లెల రూపురేఖలు మారాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తున్నారని అలానే రైతు బీమా తో రైతన్నలకు భరోసా కల్పిస్తున్నారని గుర్తు చేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటుగా గ్రామాల్లో, పట్టణాల్లో కోతలు లేకుండా నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల వారు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తామని ప్రకటించడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గర్వకారణం గా ఉందని పేర్కొన్నారు టీ. ఆర్.ఎస్ ప్రభుత్వం లోనే మధిర నియోజకవర్గ అభివృద్ధి జరుగుతోందని భవిష్యత్ లో మధిర నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామూర్తి గడ్డం భద్రయ్య మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్ ,ఎంపీపీ మెండం లలిత వెంకన్న ,మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు , రైతు బంధు మండల కన్వీనర్ చావా వేణు, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, మండల టౌన్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, మేడికొండ కల్యాణి కిరణ్, తొగురు వరలక్ష్మీ ఓంకార్, సర్పంచ్ లు నంద్రు సుశీల, కోట రామారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చావా రామ కృష్ణ, కర్నాటి దుర్గా శ్రీనివాసరావు, అరిగే శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, గద్దల మాధురి, దీరావత్ మాధవి, నరేందర్ రెడ్డి, అబ్బూరి రామన్, యన్నంసెట్టి అప్పారావు, ఇక్బాల్, ప్యారీ, కొండయ్య, వినయ్ కుమార్, ఉద్దండయ్య, సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం



రాయికల్ ,మార్చి 19( ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ మండలం లోని చెర్ల కొండాపూర్ గ్రామంలో ఆదివారం (మార్చి 20న)సాయంకాలం వేళ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం జరుగునని మండలంలోని ప్రక్కల గ్రామాల భక్తులు పాల్గొంటారని ,గ్రామ సర్పంచ్ ఆకుల రాజ్యలక్ష్మి లక్ష్మీనారాయణ,వార్డ్ మెంబర్ ల తో కలిసి ఆలయ అర్చకుడు దేవుని నారాయణ తెలిపారు .

## స్వయం ఉపాధి కల్పన పథకం ద్వారా మంజూరైన చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్, మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి



జగిత్యాల, మార్చి, 19 ( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పట్టణానికి చెందిన అడ్లగట్ట అనూష శ్రీనివాస్ కు జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా స్వయం ఉపాధి కల్పన పథకం నుండి మంజూరైన 1,80,000/- రూపాయల విలువగల చెక్కును లబ్దిదారుకి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి ప్రవీణ్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ డా.నరేష్, కమిషనర్ స్వరూప రాణి, కౌన్సిలర్ పంబాల రాము, నాయకులు వానరాసి తిరుమలయ్య తదితరులు ఉన్నారు.

## గ్రామంలో హైమాక్స్ లైట్స్ ప్రారంభించిన సర్పంచ్...



బీరుపూర్, మార్చి 19 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ తుంగూర్ గ్రామంలో ఎస్సి మరియు ఓడ్డేర కాలనీలలో నూతన హైమాక్స్ లైట్స్ ను గ్రామ సర్పంచ్ గుడిసే శ్రీమతి జితేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ మెంబర్ యండి బీబా ఎంపిటీసీ అడేపు మల్లీశ్వరి ఉప సర్పంచ్ పూదూరి రమేష్ కాలనీల ప్రజలు వార్డు సభ్యులు దంటికే భాగ్య బేత్తేపు రాజన్న ఉయ్యాల శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హక్కులపై నిరంతరం పోరాడాలి

**ఉస్మానియా జర్నలిజం కాలేజీ ప్రొఫెసర్ పద్మజా షా**






వికారాబాద్ బ్యూరో 19 మార్చి ప్రజాపాలన : మహిళా హక్కుల సాధనకు నిరంతరం పోరాడాలని ఉస్మానియా జర్నలిజం కాలేజీ ప్రొఫెసర్ పద్మజా షా పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ ముద్ద భక్త వత్సలం గార్డెన్ లో ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యూ) రాష్ట్ర స్థాయి అవగాహన తరగతులు జిల్లా కార్యదర్శి ఎర్ర గీత మహేందర్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. "మహిళా పోరాటాలు వర్ధిల్లాలి " "స్త్రీ, పురుష సమానత్వం కై పోరాడుదాం " "ప్రగతిశీల మహిళా సంఘం వర్ధిల్లాలి " నినాదాల మధ్య రాష్ట్ర అధ్యక్షులు పివోడబ్ల్యూ జెండాను ఆవిష్కరించారు. "కదలిరా ఓ మహిళ కదలిరా "అంటూ ఉత్తేజ పూరితంగా పాడిన పాటతో అందరూ గొంతు కలిపి పాడారు.అనంతరం రాష్ట్ర అవగాహన తరగతులను పద్మజా షా ఉస్మానియా జర్నలిజం కాలేజీ ప్రొఫెసర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సమాజాన్ని అర్థం చేసుకోవడానికి అవగాహన పెంచుకోవడం చాలా అవసరమని పేర్కొన్నారు. గత ఏడెనిమిది సంవత్సరాలుగా మహిళల హక్కులపై దాడి తీవ్రమైనది అన్నారు. మతోన్మాదంతో దాడులు పెరుగుతున్నాయని లవ్ జిహాద్ , హిజాబ్ సమస్యలను ఎజెండా మీదకు తెచ్చి హిందూ ముస్లిం ఘర్షణలను సృష్టిస్తున్నారని విమర్శించారు. మైనార్టీలపై దళితులపై దాడులకు వ్యతిరేకంగా వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ప్రగతిశీల మహిళా సంఘం లాంటి సంఘాల దేనని అన్నారు. మహిళా హక్కులపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ మాట్లాడుతూ 1991 నుండి ప్రారంభమైన మహిళా సంఘం మహిళా సమస్యలపై ప్రధానంగా మహిళల పై పెరుగుతున్న హింసకు వ్యతిరేకంగా సమాన హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతి స్త్రీ పురుష సమానత్వం కోసం సమసమాజం కోసం పోరాడి అమరులైన అమరవీరులకు సంతాపం తెలుపగా అంతా నిలబడి రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించారు .వేదికపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి తెలంగాణ తెలంగాణ రాష్ట్ర నాయకులు జి అనసూయ, అఖిల భారత రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జె వి చలపతి రావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి మహేందర్ వేదిక నలంకరించగా అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర అవగాహన తరగతులు ప్రారంభమయ్యాయి. వివిధ జిల్లాల నుండి 80 మంది మహిళా కార్యకర్తలు ఈ సదస్సుకు అవగాహన తరగతులకు హాజరయ్యారు. రాష్ట్ర నాయకులు బి అనసూయ ,సీత, మంగ హరిత, గీత తదితరులు హాజరయ్యారు.

## త్వరలో శంకుస్థాపన చేయనున్న మదనపల్లి మార్కెట్..






పాలేరు మార్చు 19 ప్రజా పాలన ప్రతినిధి :ఖమ్మం రూరల్ మండలంలోని మదనపల్లి మార్కెట్ యార్డ్ ని సందర్శించిన పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి మదనపల్లి మార్కెట్ ని అతి త్వరలో నిర్మించుకుందమని అన్నారు నిర్మాణ పనులను త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్టు పాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి శనివారం ఉదయం మదనపల్లి సందర్శించిన సందర్భంగా తెలియజేశారు మార్కెట్ ఉపయోగం లోకి వస్తే కూసుమంచి తిరుమలాయ పాలెం నేలకొండపల్లి మండలాల రైతులకు చాలా దగ్గరగా అనువుగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో లో మార్కెట్ కమిటీ చైర్మన్ మలిదు అరుణ, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జెడ్ పి టి సి ఇంటూరి బేబీ శేఖర్, రూరల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఇతరులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా జెడ్పి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు వినతి



జగిత్యాల, మార్చి 19 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అన్ని విభాగాల తరపున శనివారంనాడు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మరియు జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ ను కలిసి ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ లో భాగంగా విద్యావ్యవస్థలో సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేయుచున్న వివిధ విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగులను అందరిని క్రమబద్ధీకరించాలని, మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి ఛైర్మెన్ దామోదర్ రావు, జగిత్యాల సమగ్ర శిక్ష అభియాన్ అధ్యక్షులు బర్ల నారాయణ, జనరల్ సెక్రెటరీ బి.శ్రీకాంత్, అధ్యక్షులు అనుమల శ్రీనివాస్, కోశాధికారి చిట్యాల రవి, ఎం.ఐ.ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి.ఫరూక్,ఐ.ఈ.ఆర్.పి టి.రాజేందర్ మరియు జగిత్యాల జిల్లా క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (ఎన్.ఎఫ్.ఈ) జనరల్ సెక్రెటరీ కుడుకల రవీందర్, యు.ఆర్.ఎస్ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్ ప్రమాదాలు నివారించాలి: ఎస్సై తిరుపతి




భద్రాద్రి కొత్తగూడెం (ప్రజాపాలన ప్రతినిధి)ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిభంధనలు తప్పనిసరిగా పాటించి రోడ్ ప్రమాదాలు నివారించాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతి కోరారు.శనివారం ఉదయం స్థానిక గోళ్లగట్టా రోడ్ లోని క్రీడామైదానం అడ్డాలోని ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగు నిర్వహించారు.పెండింగు చలానాలు ప్రభుత్వం కల్పించిన రాయితీ సదుపాయం వినియోగించుకుని చెల్లించాలన్నారు.ప్రతీ ఆటో సంభందిత ధ్రువపత్రాలు కల్గి ఉండాలని,ఆటోలలో డెక్కులు తొలగించాలి అన్నారు.నిర్ణీత వేగంతో ఆటోలు నడపాలని,పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించ వద్దని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని,సెల్ ఫోన్ మాట్లడుతూ డ్రయివింగ్ చేయొద్దని హెచ్చరించారు.నిభందనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని ఆయన తెలిపారు.

## అన్నారుగూడెంలో ఘనంగా శ్రీ కృష్ణకళ్యాణ మహొత్సవం..



తల్లాడ, మార్చి 19 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో జన్నారం వెళ్లే రోడ్డులో ఉన్న శ్రీకృష్ణ దేవాలయం వద్ద శుక్రవారం రాత్రి కళ్యాణ మహొత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చెన్ను భాస్కర్, కళావతి దంపతుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులందరూ చూస్తుండగా కళ్యాణ వేడుక వైభవంగా జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 20, మార్చి 2022


## ఇమ్రాన్‌కు కష్టకాలం

నిన్న మొన్న వరకూ పాకిస్తాన్ సైన్యానికి ఇష్టసఖుడిగా ఉన్న ఆ దేశ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పీఠం కదులుతున్న జాడలు కనబడుతున్నాయి. దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడానికీ, ద్రవ్యోల్బణం కట్టుదాటడానికీ ఇమ్రానే బాధ్యుడంటూ ఇప్పటికే పాకిస్తాన్ ముస్లిం లీగ్(నవాజ్), పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ(పీపీపీ)లు పాకిస్తాన్ పార్లమెంటు జాతీయ అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చాయి. వచ్చే సోమవారం దీనిపై చర్చ ప్రారంభం కాబోతుండగా ఈ నెల 28న తీర్మానంపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. ఆయన సొంత పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్‌ఎ ఇన్సాఫ్(పీటీఐ) నుంచి 24 మంది ఎంపీలు తప్పుకొంటున్నట్టు కథనాలు వస్తుండగా, అధికార కూటమికి గుడ్‌బై చెబుతున్నట్టు మిత్రపక్షం ఒకటి ప్రకటించింది. ప్రస్తుతం పీపీపీ నాయకుడు, బేనజీర్ భుట్టో కుమారుడు బిలావల్ భుట్టో జర్దారీ సాగిస్తున్న 'లాంగ్‌మార్చ్' సరిగ్గా అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరిగేనాటికి ముగుస్తుందంటున్నారు. కనుక ఇమ్రాన్ ఖాన్‌కు మున్ముందు వరస తిప్పలే. 324 మంది సభ్యులుండే జాతీయ అసెంబ్లీలో పీటీఐకి సొంతంగా 155 మంది సభ్యులున్నారు. ఆరు పార్టీలకు చెందిన 23 మంది మద్దతుంది. ప్రభుత్వ మనుగడకు కనీసం 172 మంది అవసరం. కనుక ఇప్పుడున్నవారిలో ఏడెనిమిదిమంది జారుకున్నా ఇమ్రాన్‌కు ముప్పు ముంచుకొచ్చినట్టే. నాలుగేళ్ల క్రితం సైన్యం ప్రాపకంతో అధికారంలోకొచ్చిన ఇమ్రాన్‌కు అసంతృప్తి కొత్తగాదు. ఆ దేశానికి ఆర్థిక సంక్షోభాలూ పాతవే. ఈ సంక్షోభాలే విపక్షాలకు ఇంధనంగా ఉపయోగపడుతుంటాయి. సైన్యం ఆశీస్సులుంటే విపక్ష నిరసనలు హోరెత్తుతాయి. లేదంటే విపక్ష నేతలంతా జైలు పాలవుతారు. ఇమ్రాన్‌ను పదవీచ్యుతుణ్ణి చేయడానికి దాదాపు రెండేళ్లుగా ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. పాకిస్తాన్ ప్రజాస్వామ్య ఉద్యమం(పీడీఎం) పేరిట నిరుడు ఉద్యమం నడిచింది. సైన్యం ఇమ్రాన్ వెనక దృఢంగా నిలవడంతో అది చప్పున చల్లారింది. తాజాగా 'అవిశ్వాస' సెగ కూడా ఆ బాపతే కావొచ్చని అనేకులు అనుకుంటుండగా అది రోజురోజుకూ విస్తరిస్తున్న వైనం అధికార పక్షానికి చెమటలు పట్టిస్తోంది. అసలు పాకిస్తాన్‌కు ఏమైంది? రోజులు మారుతున్నాయనీ, వాటితోపాటు తమ స్థానమూ చెల్లాచెదురవుతున్నదనీ అక్కడి పాలకులు గ్రహించకపోవడమే ఆ దేశానికి శాపమైంది. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో అడిగిందే తడవుగా అమెరికా డాలర్ల వర్షం కురిపించేది. అప్పుడప్పుడు ప్రజామోదంతో అధికారంలోకొచ్చిన పాలకులున్నా... ఆ ప్రభుత్వాలను కూలదోసి అధికార పీఠం సొంతం చేసుకున్న సైనికాధినేతలకు కొదవలేదు. అయూబ్ ఖాన్, యాహ్యా ఖాన్ మొదలు జియా వుల్ హక్, పెర్వేజ్ ముషార్రఫ్ వరకూ ఇందుకు ఉదాహరణలు. జియా అయితే అప్పటి ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టోను కూలదోసి తప్పుడు ఆరోపణలతో ఖైదు చేయడమే కాదు... విచారణ తతంగం నడిపి ఉరి తీయించాడు. కానీ సోవియెట్ యూనియన్ కుప్పకూలి అమెరికా ఏకచ్ఛత్రాధిపత్యం ఏర్పడ్డాక, ప్రపంచీకరణ తర్వాత పాకిస్తాన్ ప్రాభవం క్షీణించడం మొదలైంది. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి సాగించిన ఎడతెగని యుద్ధంలో తలబొప్పి కట్టి, అఫ్గాన్ నుంచి తప్పుకున్నాక అమెరికాకు పాకిస్తాన్‌తో మునుపటంత అవసరం లేకుండా పోయింది. పైగా అమెరికాకు మన దేశం మిత్రపక్షమైంది. అమెరికా స్థానంలో చైనా వస్తుందనీ, దాన్నుంచి పుష్కలంగా సాయం అందుతుందనీ పాకిస్తాన్ పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యాయి. అడిగినంత ఆర్థిక సాయం అందిస్తూనే, ఏమేం చేయాలో శాసించడం చైనాకు అలవాటు. ఇచ్చిన సొమ్ముకు మరిన్ని రెట్లు వసూలు చేయడం ఆనవాయితీ. అదే ఇమ్రాన్ కొంప ముంచింది. ఆదాయంలో అత్యధికం వడ్డీల చెల్లింపులకే పోతుంటే ఆయన ప్రభుత్వానికి కాళ్లూ చేతులూ ఆడలేదు. మౌలిక సదుపాయాల కల్పన, పారిశ్రామికీకరణ వంటివి దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురికావడంతో దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది. ద్రవ్యోల్బణంతో రూపాయి చిక్కుతోంది. ధరలు ఆకాశాన్నంటాయి. నిరుద్యోగం అమాంతం పెరిగింది. మధ్య తరగతి అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతోంది. ఉక్రెయిన్‌లో రష్యా సాగిస్తున్న యుద్ధం ఈ పరిస్థితిని మరింత దిగజార్చింది. చుట్టుముట్టిన ఈ సంక్షోభాల నుంచి బయటపడేందుకు దారీ తెన్నూ తోచక ఇమ్రాన్ ఊపిరాడకుండా ఉన్నారు. వాస్తవానికి ప్రస్తుత ఆర్థిక సంక్షోభంలో పాకిస్తాన్ సైన్యం పాత్రే ప్రధానమైనది. ఇమ్రాన్‌ను ముందుపెట్టి వెనకనుంచి అది సాగించిన మంత్రాంగమే దీనికంతా మూలం. చేసిందంతా చేసి ఇప్పుడు తనకేమీ సంబంధం లేదన్నట్టు ప్రవర్తిస్తోంది. ప్రభుత్వానికి అండగా సైన్యం ముందుకు రావాలనీ, విపక్షాల నిరసనను అణిచేయాలనీ పాకిస్తాన్ సమాచార మంత్రి ఫవాద్ హుస్సేన్ బహిరంగ ప్రకటన ద్వారా మొర పెట్టుకోగా, 'దేశ రాజకీయాల్లో మా జోక్యం ఉండద'ంటూ సైన్యం బదులు పలికింది. పైగా తాము మొదటినుంచీ రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటున్నామని గుర్తుచేసింది. సారాంశంలో ఇమ్రాన్‌ను బలిపశువును చేయడానికే అది సిద్ధపడిన సూచనలు కనబడుతున్నాయి. ఇదంతా అంతిమంగా తమ శత్రువు నవాజ్ షరీఫ్‌కు లాభిస్తుందనుకుంటే సైన్యం వెనక్కి తగ్గినా ఆశ్చర్యం లేదు. ఏతా వాతా తాము ఇష్టపడి గద్దెనెక్కించిన ఇమ్రాన్ భవితవ్యం ఇప్పుడు సైన్యం చేతుల్లో ఉంది. దాని ధృతరాష్ట్ర కౌగిలి నుంచి బయట పడనంతవరకూ పాకిస్తాన్ రాత మారదు. ఆ దేశాన్ని చుట్టుముట్టిన సంక్షోభాలూ సమసిపోవు.

# అభివృద్ధిరహిత సంక్షేమం!

ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు పేదల కష్టాలను తగ్గిస్తున్నప్పటికీ అవి ఎటువంటి 'అభివృద్ధి'ని తీసుకురావడం లేదు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక ఓటర్లు 'అభివృద్ధి'ని ఆకాంక్షించినప్పటికీ యథాపూర్వస్థితికే ఓటువేశారు. సంక్షేమవాదం ఉపయోగకరమైనదే అయినా అది యథార్థ, కలకాలం నిలిచే అభివృద్ధికి ప్రత్యామ్నాయం కాదు. అసలైన అభివృద్ధి అనేది మౌలిక సంస్కరణలు, కనిష్ఠ ప్రభుత్వ నియంత్రణ, గరిష్ఠ పోటీ, నిజమైన సమాఖ్య విధానంతో మాత్రమే సుసాధ్యమవుతుంది.'కరోనా వైరస్ ముప్పు నెదుర్కొనేందుకు భారత్ సర్వసన్నద్ధంగా ఉంది'– ఇవి, 2020 మార్చి 2న నాటి ఆరోగ్యశాఖ మంత్రి హర్ష్‌వర్ధన్ పార్లమెంటుకు చెప్పిన మాటలు. ఆయన ఇంకా ఇలా చెప్పారు: 'ప్రజలు ఆందోళనపడవలసిన అవసరముందని, భయంతో రేయింబవళ్లు తప్పనిసరిగా మాస్క్ ధరించవలసి వుందని నేను భావించడం లేదు. మాస్క్ ధరించాలా లేదా అన్నది వారిష్టం'. మంత్రి మహాశయుని నుంచి స్ఫూర్తి పొందిన ఒక డాక్టర్ నితిన్ ఇలా ట్వీట్ చేశాడు: 'ఒక ఫిజీషియన్‌గా మీ మాటలు విశ్వసిస్తున్నాను. మీ పాలనా దక్షతలోనూ, నేను శిక్షణ పొందిన వైద్య వ్యవస్థలోనూ నాకు పరిపూర్ణ నమ్మకం ఉంది. మనం కలిసికట్టుగా కరోనా మహమ్మారిని జయించగలం' 2020 మార్చి 24 రాత్రి నుంచి దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించారు. 2021 జూలై 7న, కొవిడ్ రెండో విజృంభణ ఉధృతమవుతున్న దశలో, మంత్రిమండలికి రాజీనామా చేయమని డాక్టర్ హర్ష్‌వర్ధన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశించారు! 2022 ఫిబ్రవరి నెలకు సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ , భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) నివేదికలను చదివినప్పుడు నాకు డాక్టర్ వర్ధన్, డాక్టర్ నితిన్ మాటలు జ్ఞాపకమొచ్చాయి. దేశ ఆర్థిక వ్యవస్థ నిర్వహణకు, ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఆర్థిక మంత్రిత్వ శాఖ బాధ్యత వహిస్తుంది కదా. కనుక తన నివేదికలో తనను తాను ప్రశంసించుకోవడం, అభినందించుకోవడం అర్థం చేసుకోదగిన విషయాలే. దేశ ద్రవ్య వ్యవహారాల నియంత్రణ కర్త అయిన ఆర్బీఐ, దేశ ఆర్థిక వ్యవస్థ నిర్వహణ తీరుతెన్నుల గురించి నిశితంగా, నిష్పక్షపాతంగా మాట్లాడగలదని ఎవరైనా ఆశిస్తారు.. అయితే రెండు నివేదికలు







చదివిన తరువాత రెండిటిలోనూ సమాచారం ఒకే విధంగా ఉన్నదనే భావనన కలిగింది. అసలు ఆ రెండు నివేదికలను ఒకే వ్యక్తి రాయలేదు కదా అనే ఆశ్చర్యం నన్ను ముంచెత్తివేసింది!దేశ ఆర్థిక వ్యవస్థపై ఆర్బీఐ నివేదిక చాలా నిరుత్సాహకరంగా ప్రారంభమయింది: 'ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చాలా సమస్యలతో సతమతమవుతూ ఉంది ఒమైక్రాన్ బెడద ఇంకా కొనసాగుతూనే ఉంది... ద్రవ్యోల్బణం పెరిగిపోవడం పట్ల కేంద్ర బ్యాంకులు ఆందోళన చెందుతున్నాయి. అభివృద్ధి చెందిన, ఆవిర్భవిస్తున్న మార్కెట్ ఆర్థిక వ్యవస్థలు తమ ద్రవ్య విధానాన్ని మార్చుకుంటున్నాయి'. ఈ నివేదిక ముగింపు కూడా అంతే విచారగ్రస్తంగా ఉంది: 'అన్ని ఆర్థిక వ్యవస్థలనూ ద్రవ్యోల్బణం పీడిస్తోంది. సరుకుల ధరలు పెరిగిపోతున్నాయి. ప్రపంచ స్థూల ఆర్థిక పరిస్థితి అనిశ్చితంగా ఉంది. మదుపుదారులు ఉత్సాహంగా లేరు. ఫలితంగా పెట్టుబడుల ప్రవాహం మందగించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిన కోలుకునేందుకు ఇవేవీ దోహదం చేసేవి కావు'. ఆరంభంలోనూ, ముగింపులోనూ ఆర్బీఐ నివేదిక ప్రభుత్వ నివేదికకు భిన్నంగా లేదు. 'అంతర్జాతీయ వ్యవహారాలలో ఇటీవలి పరిణామాలు ఆర్థికాభివృద్ధి వ్యవహారాలలో అనిశ్చితిని నెలకొల్పాయి. కొత్త ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణంపై నిశ్చిత దృక్పథానికి ఆస్కారం లేకుండా చేశాయి'. కొత్త ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ నిరాటంకంగా పురోగమించాలని కోరుకుంటున్నాను. అయితే కొన్ని వాస్తవాలపై మనం దృష్టి పెట్టవలసి ఉంది. అవి: (1) 2022–23 ఆర్థిక సంవత్సరంలో ప్రతి ఆర్థిక వ్యవస్థ స్థూల దేశీయోత్పత్తి వృద్ధిరేటు పెరుగుదల సగటున 1.5 శాతం మేరకు తగ్గిపోగలదని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అంచనా వేసింది. అమెరికా వృద్ధిరేటు 2 శాతం, చైనా వృద్ధి రేటు 3.2 శాతం మేరకు తగ్గిపోయే అవకాశముంది. మరి భారత్ వృద్ధి రేటు కేవలం 0.5 శాతం మాత్రమే తగ్గిపోగలదనే విషయాన్ని విశ్వసించడం ఎలా? 9 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ పురోగమించడం సాధ్యమవుతుందా? (2) పలు అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలోనూ, ఆవిర్భవిస్తున్న మార్కెట్ ఆర్థిక వ్యవస్థలలోనూ ద్రవ్యోల్బణం బాగా పెరిగింది. బంగారం, ఆహారం, సరుకుల ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఫిబ్రవరిలో టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం 13.1 శాతం కాగా వినియోగదారుల ధరల సూచీ ద్రవ్యోల్బణం 6.1 శాతంగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం 5.9 శాతానికి, తయారీ రంగ ద్రవ్యోల్బణం 9.8 శాతానికి, ఇంధన ద్రవ్యోల్బణం 8.7 శాతానికి పెరిగింది. (3) మదుపుదారులను నిరుత్సాహం ఆవహించింది. స్టాక్ మార్కెట్ల పరిస్థితి సజావుగా లేదు. బ్యాంకు వడ్డీరేట్లు ఇప్పటికే పెరిగాయి. ఇంకా పెంచనున్నట్టు కేంద్ర బ్యాంకులు హెచ్చరిస్తున్నాయి. (4) ఉద్యోగితా రంగంలో ముఖ్యంగా మన దేశంలో కార్మిక భాగస్వామ్య రేటు పడిపోయింది. ఉద్యోగాలలో ఉన్న కార్మికుల సంఖ్య తగ్గిపోయింది. (5) వ్యయాల విషయానికి వస్తే మూలధన వ్యయాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. అయితే ప్రభుత్వ మూలధన వ్యయాలు అనుమానాస్పదంగా ఉన్నాయి. మార్కెట్ నుంచి రుణాలు తీసుకోవడం ద్వారా మూలధన వ్యయాలకు నిధులు సమకూరుస్తున్నారు. కచ్చితంగా చెప్పాలంటే దేశ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి శుభస్కరంగా లేదు. భవిష్యత్తు ఆశావహంగా కనిపించడం లేదు. నిపుణ నిర్వహణతో మాత్రమే ఆర్థిక వ్యవస్థను సమస్యల నుంచి గట్టెక్కించడం సాధ్యమవుతుంది. హై ఫ్రీక్వెన్సీ ఇండికేటర్స్ చాల వరకు మధ్యతరగతి, సంపన్న వర్గాల ఆర్థిక స్థితిగతులను మాత్రమే ప్రతిబింబిస్తున్నాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో పేదలు సతమతమవుతున్నారు. కొత్త ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం ఘనంగా వెల్లడిస్తున్న గణాంకాలు ప్రశ్నార్థకంగా ఉన్నాయి. నిరుపేదలు, అవిద్యావంతులు, అనిపుణ కార్మికులకు అవసరమైన ఉద్యోగాల సృష్టి జరగడమే లేదు. వ్యవసాయ రంగంలోనూ, సేవల రంగంలోనూ, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలలో కొత్త ఉద్యోగాల సృష్టిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో కూడిన శ్రద్ధ చూపడం లేదు. ఈ పరిస్థితులలో వారు సంక్షేమవాదంతో సంతృప్తి చెందుతున్నారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు పేదల కష్టాలను తగ్గిస్తున్నప్పటికీ అవి ఎటువంటి 'అభివృద్ధి'ని తీసుకురావడం లేదు. ఇటీవలే ముగిసిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక ఓటర్లు 'అభివృద్ధి'ని ఆకాంక్షించినప్పటికీ యథాపూర్వస్థితికే ఓటువేశారు.సంక్షేమవాదం ఉపయోగకరమైనదే అయినా అది యథార్థ, కలకాలం నిలిచే అభివృద్ధికి ప్రత్యామ్నాయం కాదు. అసలైన అభివృద్ధి అనేది మౌలిక సంస్కరణలు, కనిష్ఠ ప్రభుత్వ నియంత్రణ, గరిష్ఠ పోటీ, భయాలు, బెదిరింపులకు తావులేని వాతావరణం, వైవిధ్యాల పట్ల సహన భావం, నిజమైన సమాఖ్య విధానంతో మాత్రమే సుసాధ్యమవుతుంది. ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరగగా నాలుగు రాష్ట్రాలు మార్పుకు కాకుండా యథాపూర్వస్థితికే ఓటువేశారు. వారు నిజంగా శాశ్వత, సుస్థిర అభివృద్ధికి వ్యతిరేకంగా ఓటు వేశారా అన్నది కాలమే చెప్పుతుంది.

# సముచిత నిర్ణయం

ముడిచమురు దిగుమతి విషయంలో అమెరికా శాపాలకు ఏమాత్రం వెరవకూడదని భారత్ తీసుకున్న నిర్ణయం సాహసోపేతం, సముచితం. యుద్ధకాలంలో చమురుధరలు ఆకాశాన్నంటి, ఇంధన సంక్షోభ భయం కలుగుతున్న స్థితిలో, రష్యా భారీ డిస్కౌంట్‌తో ఇస్తానన్న చమురు అందుకోవాలని భారత్ నిర్ణయించుకుంది. రెండు దేశాల మధ్యా కుదిరిన లావాదేవీ మేరకు ఓ మూడున్నర మిలియన్ బ్యారెళ్ళ ముడిచమురు దేశానికి వెంటనే చేరుతుంది. రవాణా, బీమా ఇత్యాది భారాలన్నీ తానే భరిస్తానని రష్యా చెప్పిన తరువాత, చెల్లింపులకు సంబంధించి కూడా సోవియట్ కాలం నాటి రూపాయి రూబుల్ మారకం పద్ధతికి సరేనన్నాక ఇక కాదనేందుకు ఏమీ లేదు.రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోబోతున్నట్టు సోమవారం రాజ్యసభలో కేంద్రమంత్రి ప్రకటించగానే, అమెరికా గుర్రుమనడం ఖాయమని నిపుణులు అనుమానించారు. సాంకేతికంగా దీనిని కాదనలేని స్థితిలో ఉన్న అమెరికా భారత్‌ను నిందించకుండా ఎంతో జాగ్రత్తగా వ్యాఖ్యానించింది. ఈ చమురు కొనుగోలు ఆంక్షల ఉల్లంఘన కాబోదని అంటూనే, చరిత్రలో తన స్థానం ఎక్కడ ఉంటుందో భారత్ ఆలోచించుకోవాలని అమెరికా వ్యాఖ్యానించింది.రష్యా నాయకత్వానికి మద్దతు ఇస్తే ఒక దురాక్రమణను సమర్థించినట్టే, దీని ప్రభావం ప్రమాదకరమైనది అని వైట్ ?హౌస్ మీడియా కార్యదర్శి వ్యాఖ్యానించారు. భారత్ ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ రష్యాకు సాయపడకూడదని అమెరికా నేతలు ఇప్పటికే అంటున్నారు. కానీ, రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో తాను ఎవరిపక్షమన్నది భారత్ పరోక్షంగా చెప్పకనే చెప్పింది. ఉక్రెయిన్ నుంచి వైద్యవిద్యార్థులను తెచ్చుకోవడం తప్ప దానికి సానుభూతి చూపిందీ లేదు, రష్యా సైనికచర్యలను విమర్శించిందీ లేదు. రష్యాకు వ్యతిరేకంగా ఏ స్థాయిలో ఏ రూపంలో ఏ తీర్మానం ముందుకొచ్చినా ఓటింగ్‌లో పాల్గొనకుండా, చర్చల ద్వారా సంక్షోభాన్ని పరిష్కరించుకోవాలని హితవు చెప్పి ఊరుకుంది. అందువల్ల చమురు విషయంలో భారత్ నిర్ణయం అమెరికాకు ఆశ్చర్యం కలిగించదు. కానీ, రష్యాతో ఇలా మరింత పూసుకోవడం ద్వారా భారత్‌ను తనవైపు తిప్పుకోవాలన్న అమెరికా ప్రయత్నాలకు బాహాటంగానే దెబ్బకొట్టినట్టయింది. ఇరాన్‌తో అణుఒప్పందాన్ని అర్థంతరంగా రద్దుచేసిన అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కారణంగా ఇరాన్ నుంచి ఎంతో చవుకగా లభించే చమురును భారత్ వదులుకోవలసి వచ్చింది. వెనెజులా విషయంలోనూ ఇదే జరిగింది. ఒకపక్క అనేక అమెరికా మిత్రదేశాలు రష్యా చమురు, గ్యాస్ మీద ఆధారపడివుండగా, మరోపక్క తనకు అమెరికా హితవు చెప్పడమేమిటన్నది భారత్ ప్రశ్న. ఈ దేశాలు దాదాపు పూర్తిగా రష్యా చమురుమీదే ఆధారపడివుండగా, భారత్ ఇంధన అవసరాల్లో మూడుశాతం మాత్రమే రష్యా తీరుస్తున్నది. రోజువారీగా తనకు అవసరపడే ఐదుమిలియన్ బారెళ్ళ చమురు దిగుమతులకోసం భారత్ ప్రధానంగా ఇరాక్, సౌదీ, అరబ్ ఎమిరేట్స్ ఇత్యాది దేశాలపై ఆధారపడింది. ఇటీవలికాలంలో 8శాతం వరకూ చేరిన అమెరికా సరఫరాలు మరింత హెచ్చవచ్చునని కూడా అంటున్నారు. చమురు సరఫరాకు తానూ సిద్ధమేనన్న ఇరాన్ ప్రతిపాదనను సైతం భారత్ పరిశీలించవచ్చును.భవిష్యత్తులో ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించిన పుస్తకాల్లో మీ స్థానం ఏమిటన్న అమెరికా శాపాన్ని భారత్ ఖాతరు చేయనవసరం లేదు. అమెరికాని పూర్తిగా నమ్ముకుంటే మునిగిపోతామని కూడా ఈ యుద్ధం మనకు మరోవిధంగా గుర్తుచేసింది. ఒకపక్క ఉక్రెయిన్‌కు ఎన్నోనమ్మకాలు, ఆశలు కలిగించి, మరోపక్క రష్యాను తమ వ్యాఖ్యలతో, చర్యలతో రెచ్చగొట్టి ఈ దురాక్రమణకు ఒకరకంగా పాశ్చాత్యదేశాలు కారణమైనాయి. కరోనా కష్టం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న



మిగతా ప్రపంచంమీద ఈ యుద్ధం, ఆంక్షల ప్రభావం ఏ విధంగా ఉంటుందో కూడా అవి ఆలోచించలేదు. యుద్ధం కారణంగా చమురు ధర విపరీతంగా పెరిగిపోతే, పూర్తిగా దిగుమతులపై ఆధారపడిన భారత్ వంటి అర్థికవ్యవస్థలు కుప్పకూలిపోతాయి. ఇప్పుడు, అంతర్జాతీయ మార్కెట్ ధరకంటే ఓ పాతికడాలర్లు తక్కువకు ముడిచమురు లభిస్తున్న నేపథ్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ బాటలో మిగతా చమురుశుద్ధి సంస్థలు కూడా నడుస్తున్నాయి. క్రమంగా కోటిన్నర బ్యారెళ్ళవరకూ రష్యానుంచి కొనుగోళ్ళు జరగవచ్చునని వార్తలు వస్తున్నాయి. ఎన్నికలు అవగానే పెట్రోబాదుడు తప్పదని భయపడిన ప్రజలకు అది కాస్తంత తక్కువ రేటుకు దక్కే అవకాశాలు కూడా కాదనలేం.

# ఇప్పటికే మంజూరైన రోడ్డుకు... నిరసన దీక్ష చేయడం విడ్డూరం: కౌన్సిలర్ గోపగళ్ళ మహేందర్



ఇబ్రహీంపట్నం మార్చి 19 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం: ఇప్పటికే ప్రభుత్వం ద్వారా రోడ్డు మంజూరై టెండరు పనులను కాంట్రాక్టర్ అప్పజెప్పడం కూడా జరిగిపోయిందని,కాంట్రాక్ట పరంగా టెక్నికల్ పనులు కూడా రెండు మూడు రోజుల్లో పూర్తయి రోడ్డు పనులు ప్రారంభం అవుతున్న దశలో,ఈవిదంగా రోడ్డు వెయ్యబోతున్న దానికి నిరసన దీక్ష చేయడం చాలా విడ్డూరంగా ఉందని కౌన్సిలర్ గొపగళ్ళ మహేందర్ ఆవేదన వ్యక్తం జేశారు.మండలంలోని అదిబాట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్లో తెరాస నాయకులు ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మహేందర్ మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితవే రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ చేతులమీదుగా ఈ రోడ్డుకు శంకుస్థావన చేయుడం జరిగిందని,ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేయడంతో రోడ్డు పనులను కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం కూడా అయిపోయి,రోడ్డు టెక్నికల్ పనులు జరుగుతున్నాయని, రెండు మూడు రోజుల్లో తప్పనిసరిగా పనులు మొదలవుతాయని తెలిపారు. కేవలం కొంతమంది గిట్టనివాళ్లు, అభివృద్ధిని అడ్డుకునే వాళ్ళు అభివృద్ధి కాకుండా నిరసన దీక్షలు చేస్తున్నారని మండిపడ్డారు. వాళ్ళు దేనికి దీక్ష చేస్తున్నారో వాళ్ళకే తెలవాలని,ఇప్పటికే మంజూరై మొదలు కాబోతున్న పనులకు దీక్ష చేయడం పట్ల స్థానిక ప్రజలు కూడా ఆశ్చర్యానికి లోనవుతున్నారన్నారు. అసలు ఆ రోడ్డుకు గత పాలకుల వైఫల్యం వల్లే ఈ దుస్థితి వచ్చిందని,డ్రైనేజీ కోసం,నల్ల కలెక్షన్ కోసం రోడ్డును గోతులుగా తీసి అలాగే వదిలిపెట్టి, గుంతలమయంగా మార్చాలని ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలో వందశాతం అభివృద్ధి పనులు, తాము వచ్చాకనే జరుగుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కూడా అహర్నిశలు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పుడు కొత్తగా వేయుబోయే రోడ్డు అందరికీ అనుకూలంగా ఉంటుందని, ఇప్పుడున్న రోడ్డు కంటే కూడా వెడల్పుగా సుమారు 35 ఫిట్ల వెడల్పు, సుమారు రెండు కిలోమీటర్ల మేర పొడవు వేయడం జరుగుతుందని తెలిపారు. తెరాస మున్సిపాలిటీ అధ్యక్షుడు కొప్పు జంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ ఏర్పడిన నాటి నుండి తెరాస హయాంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించే పనులలో భాగంగా కోట్ల రూపాయుల అభివృద్ధి పనులు చేశామని, మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఉన్నతంగా తీర్చి దిద్దాలని స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చూసి ఓర్వలేక, తెరాస ప్రభుత్వానికి పేరు రావడం ఇష్టం లేని కొంతమంది గిట్టనివాళు ఈ విధంగా చిల్లర రాజకీయాలు చేయడం చాలా బాధాకరమని, ఇక ముందు ఇలా చేస్తే సహించేది లేదని తెరాస నాయకులు ముక్కెర నారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెరాస ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు కొప్పు జంగయ్య,కౌన్సిలర్స్ గోప్పగళ్ళ మహేందర్,కోలా నాగేష్ తెరాస ప్రధాన నాయకులు ముక్కెర నారాయణ,తెరాస యూత్ జనరల్ సెక్రెటరీ జీ విద్యాసాగర్,8వ వార్డు తెరాస ఉపాధ్యక్షులు పవన్ గౌడ్, తెరాస నాయకులు సంతోష్, కాకి మహేష్, రాకేష్,మల్లేష్, సాయి భారత్ గౌడ్,షోయబ్ శ్రీధర్ ఇతర తెరాస నాయకులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలను వేరుగా ఉంచాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 19 మార్చి ప్రజాపాలన : మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ నిఖిల పరిగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి చేపట్టాల్సిన పనులను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలికల ఉన్నత పాఠశాలను వేరుగా ఉంచి అందులో ఉన్న ప్రాథమిక పాఠశాలను ప్రక్కనే ఉన్న బాలుర ప్రాథమిక పాఠశాల భవనముపై నిర్మించేందుకు గల సౌకర్యాన్ని పరిశీలించాలని అధికారులకు తెలిపారు. బాలికల ఉన్నత పాఠశాల వేరుగా ఉంటే బాగుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ ల నిర్మాణము చేపట్టాలని తెలిపారు. సూచించిన ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ అధికారిని సంప్రదించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకదేవి, ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాక్ పార్లమెంట్ ను ప్రారంభించిన సర్పంచ్ మర్రి తిరుపతిరావు

**సత్తా చాటిన కూరాకుల వెంకయ్య ఐ ఎఫ్ ఎస్ స్కూల్ విద్యార్థులు**





బోనకల్, మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామ కె వి ఎం జెడ్ పి హెచ్ స్కూల్ నందు విద్యార్థుల సిలబస్ లో భాగంగా శనివారం సోషల్ సిలబస్ ప్రాక్టీస్ భాగంగా విద్యార్థులచే మాక్ పార్లమెంటు కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్లమెంట్ లోజరిగే విధానం లోక్ సభ స్పీకర్, రాష్ట్రపతి ఉపన్యాసం మంత్రివర్గ సమాధానాలు ప్రతిపక్షాల విమర్శలు ప్రతిపక్షాల వాకౌట్ లు విధానం ప్రధానమంత్రి ఉపన్యాసం పార్లమెంటులో జరిగినట్లు కళ్ళకు కట్టినట్టు విద్యార్థులు తమ నైపుణ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ మర్రి తిరుపతిరావు ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కార్యక్రమం నిర్వహించిన పాఠశాల సిబ్బంది ని అభినందిచారు. పిల్లల నైపుణ్యత పెంచుకునేందుకు చాలా ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి నైపుణ్యత కోసం ఏ విద్యార్థికి టీచర్ శత్రువు కాదు అనే విధంగా విద్యార్థులను రేపటి పౌరులు గా తీర్చిదిద్దుతున్నందుకు అభినందనలు తెలియజేసినారు.మాక్ పార్లమెంట్లో ప్రతిపక్షాలు కరోనా వ్యాక్సిన్ స్కూల్ పిల్లలకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోగ్యశాఖ మంత్రిని అడిగినదానికి అధికారపక్షం వెంటనే స్పందించి స్క్రిప్ట్ లో భాగంగా 12 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల పిల్లలకు కరోనా వ్యాక్సిన్ 40 మందికి వేసి అందరికీ అర్థమయ్యేలా కరోనా వ్యాక్సిన్ వేయించారు. పార్లమెంట్ విధానం అందరికీ అర్థమయ్యేలా కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, సోషల్ టీచర్ సుభాని మేడం, ఉపాధ్యాయులు పి ఈ టి మాదవ రావు ,పిహెచ్చి శ్రీనివాసరావు, ఏఎన్ఎం తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ 5 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, మార్చి19 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 1వ డివిజన్ సుమా రెసిడెన్సిలో రూ 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్ పనులను డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ తో కలిసి మేజర్ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కేతావత్ సుభాష్ నాయక్, డి.హరిశంకర్ రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి రవీందర్, పీర్జాదిగూడ కార్పొరేషన్ టీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, తూముకుంట్ల శ్రీధర్ రెడ్డి, ఏఈ వినీల్, కో ఆప్షన్ సభ్యులు రాందాస్ గౌడ్, చెరుకు పెంటయ్య గౌడ్, ఇర్ఫాన్, కాలనీ పెద్దలు సామల సాయిలు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపల్లెకు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : పల్లెపల్లెకు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కార్యక్రమాన్ని ఈ నెల 21 జరుగనున్నది 21వ తేదీన జక్కేపల్లి కిష్టాపూర్ చెన్నూరు యాలాల దుబ్బ తండ దేవనూరు తదితర గ్రామాల్లో పైలట్ రోహిత్ రెడ్డి కార్యక్రమం నిర్వహించి అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలి ఉన్నట్లు తెలుస్తోంది గ్రామాల లోనే ఉండి భోజనం చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అధికారిక ప్రకటన విడుదలైంది.

## ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం



కొడంగల్ ప్రతినిధి, మార్చి 19, ప్రజాపాలన: వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త , వ్యవస్థాపకులు రిటైర్డ్ టీచర్ హన్మయ్య ఆధ్వర్యంలో శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ న సింహ భారతీ స్వామి వారు పుష్పగిరి శారద మైసూరు శ్రీదత్తపీఠం భక్త బృందం వారు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పీఠాధిపతుల అనుగ్రహ ఆశీస్సులను పొందారు. దేవాలయం ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంగాయిపల్లి సర్పంచ్ పద్మమ్మ భీమప్ప, బిచ్చిరెడ్డి, సాయిరెడ్డి, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

## చినజీయర్ స్వామి క్షమాపణ చెప్పాలి

**ఎంపీటీసీ అడయి లలిత హనుమంతు**



జన్నారం రూరల్, మార్చి 19, ప్రజాపాలన: సమ్మక్క సారక్క దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చిన్న జీయర్ స్వామి క్షమాపణ చెప్పాలని సింగరాయిపేట్ ఎంపీటీసీ అడయి లలిత హనుమంతు అన్నారు, శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ దేవతలపై చిన్నా జీయర్ స్వామి అనుచిత వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. ఆయన పై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి ఫసీ ఉల్లా, పట్టణ అధ్యక్షుడు దూమల్ల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇందయ్య, మండల ప్రచారకార్యదర్శి ఎం డి అజహార్, మండల కార్యదర్శి లకావత్ తిరుపతి, సీనియర్ నాయకులు అల్లం లచ్చన్న, గంగన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, హేమంత్ చారి, ప్రవీణ్, శివ, లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషిచేద్దాం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**





వికారాబాద్ బ్యూరో 19 మార్చి ప్రజాపాలన : గ్రామంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషిచేద్దామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లి"మీతో నేను"లి కార్యక్రమంలో భాగంగా మోమిన్ పేట్ మండల పరిధిలోని సయ్యద్ అల్లీపూర్ గ్రామంలో ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు గ్రామ సర్పంచ్ పి.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పర్యటించారు. గ్రామంలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ప్రతి ఇంటికి ఇవ్వాలని సూచించారు. ప్రజలు నల్లాలకు బిగించిన చర్రలు తీయకుండా చూడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో సరిపడ నీటిని అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న బావులపై కప్పులు వెంటనే ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు మధ్యలో ఇళ్ల మధ్యలో ఉన్న స్తంభాలను మార్చి సరిచేయాలన్నారు. గ్రామంలో థర్డ్ వైర్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలోని పంట పొలాల్లో ప్రమాదకరంగా క్రిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలన్నారు. 12 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల పిల్లలకు కోవిడ్ వ్యాక్సిన్ రెండు టీకాలు ఇప్పించాలన్నారు. గ్రామ ప్రజలందరు ఎలాంటి అపోహాలు లేకుండా రెండు టీకాలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునీత, కార్యదర్శి బాల్ రాజ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దబ్బని వెంకట్, బిసి సెల్ ప్రెసిడెంట్ బల్వంత్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజారావు, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**ప్రారంభించిన జిల్లా అదనపు ఎస్పీ రూపేష్ ఐపీఎస్**



జగిత్యాల, మార్చి, 19 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ గీత విద్యాలయం మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా అదనపు ఎస్పీ రూపేష్ ఐపీఎస్ ప్రారంభించిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. మొదటగా అదనపు ఎస్పీ టాస్ వేయగా టాస్ గెలిచిన జిల్లా పోలీసు జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు. ఎస్పీ అదనపు ఎస్పీ బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన పోలీసు జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 3 వికెట్స్ కోల్పోయి 126పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ప్రెస్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 6 వికెట్స్ ను కోల్పోయి 88 పరుగులు చేయడం తో పోలీస్ జట్టు 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. అనంతరం విజేతలకు డీఎస్పీ లు ప్రకాష్ రవీందర్ రెడ్డి బహుమతులు అందించారు. ఈ యొక్క క్రికెట్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా పోలీస్ జట్టు నుండి రిజర్వ్ ఇన్స్పెక్టర్ వామన మూర్తికి లభించడం జరిగింది. బెస్ట్ బ్యాట్స్ మెన్ గా ప్రెస్ టీం నుండి హైదర్ (45 %=ఖచీూ%), బెస్ట్ బౌలర్ గా పోలీస్ టీం నుండి వెంకటేష్ (3 వికెట్స్), బెస్ట్ క్యాచ్ గా రూరల్ ఎస్. ఐ అనిల్ కు లభించింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు తో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రకాష్, రవీందర్ రెడ్డి, సి.ఐ లు కిషోర్, కృష్ణకుమార్, కోటేశ్వర్, శ్రీను రమణ మూర్తి, ఆర్ఐ లు నవీన్, వమనమూర్తి, మరియు ఎస్.ఐ లు, పాత్రికేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న వివేక్ వెంకటస్వామి





వెల్గటూర్, మార్చి 19 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలంలోని కిషన్ రావు పేట గ్రామ శివారులోని శ్రీ నాగపల్లి లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం రోజు పెద్దపెల్లి మాజీ ఎం.పి. బి.జె.పి కేంద్ర కమిటీ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ క్షేత్రాన్ని పర్యాటక ప్రాంతంగా గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్రం నుండి మంజూరు చేయిస్తానని ఆయన అన్నారు. లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు నిన్నటితో ముగిసిన సందర్భంలో దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రవి కమిటీ సభ్యులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి మండల శాఖ అధ్యక్షులు తంగళ్ళపల్లి చక్రపాణి, రాష్ట్ర అధికార ప్రతినిధి సూర్యనారాయణ, జాడీ రాజేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు గుంత సంతోష్ కుమార్, రాజారామ్ పల్లి ఎం.పి.టి.సి గాజుల మల్లేశం, మంతెన నరసయ్య, గంగారం, సత్యనారాయణ, ధర్మాజీ గంగారం తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**కంఠ మహేశ్వరస్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో పొంగులేటి..**





పాలేరు మార్చ్ 19 ప్రజా పాలన ప్రతినిధి:నేలకొండపల్లి: అన్నం పరబ్రహ్మ స్వరూపమని. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం నేలకొండపల్లి మండలం బొదుల బండ గ్రామంలోశ్రీ కంఠ మహేశ్వరస్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమన్ని పొంగులేటి ప్రారంభించి ప్రసంగించారు. అనంతరం ఇటీవల మరణించిన పగిడికత్తుల రామకృష్ణ, గుండెపోగు నాగమణిల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయంను అందజేశారు. పొంగులేటి వెంట బొదులబండ, ఎంపీటీసీ కట్టెకోల సుధాకర్, అనంత కాశయ్య, కట్టెకోల నాగేశ్వరరావు, కట్టెకోల నాగర్జున రావు, కిరణ్,కోటి సైదిరెడ్డి, కొడాలి గోవిందరావు, పొట్టపింజర నాగులు, జానారెడ్డి, శ్రీనాథ్, భానుప్రసాద్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, జుజ్జూరి రామిరెడ్డి, వెంకటరెడ్డి, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయం పైనే దృష్టి.. సంతకు సౌలతులేవి..?

## రోడ్డు ప్రక్కన విక్రయాలతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
## ప్రభుత్వ స్థలంలో సంత నిర్వహించాలని కోరుతున్న స్థానికులు

జన్నారం రూరల్, మర్చి18, ప్రజాపాలన: మండల కేంద్రం లో ప్రతి మంగళవారం జరిగే వారసంత కోసం , ప్రతిరోజూ కూరగాయల విక్రయాలు జరుపడానికి 2022-23 సంవత్సరం కోసం పొన్కల్ గ్రామ పంచాయతీ అధికారులు వేలానికి సిద్ధమౌతున్నారు. గత సంవత్సరం కంటే ఈయోడు పంచాయతీ కి ఎక్కువగా అందానీ రావాలని ఆరాటపడుతున్నారు కానీ సంతకు సరైన స్థలాన్ని కేటాయించడానికి కృషి చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

**రహదారి ప్రక్కన విక్రయాలతో పోంచి ఉన్న రోడ్డు ప్రమాదాలు**

మండల కేంద్రం లో నిర్వహించే వారసంత కు అనేక గ్రామాల్లో నుంచి ప్రజలు వస్తుంటారు. ప్రతి మంగళవారం సాయంత్రం ప్రజల తాకిడి కి ప్రదాన రహదారి జాతరను తలపిస్తుంది. ఇదీలా ఉంటే మంచిర్యాల , నిర్మల్ , అదిలాబాద్ జిల్లాల వైపు వెళ్ళే వాహనాలు ఈ ప్రదాన రహదారిపై నుంచి వెళ్ళండం వలన ప్రయాణికులతో పాటు సంతకు సరుకులు కొనుగోలు చేయడానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పుడప్పుడు రోడ్డు ప్రమాదాలు సైతం జరుగుతున్న ఘటనలు ఉన్నాయి. ప్రజలను పోగుచేయడం బారంగా బావించిన పలు పార్టీల కు చెందిన రాజకీయ నాయకులు తమ కార్యక్రమాలు విజయవంతం చేసుకోవడం కోసం ప్రజల రద్దీ ని గమనించి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ విదంగా రహదారిపై సంతతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి.

**ప్రభుత్వ స్థలం ఉన్నా వినియోగంలో నిర్లక్ష్యం**

తాహాశీల్దార్ కార్యాలయం వెనకాల ఉన్న ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 373లో(చెక్కపెల్లి కుంట ) అన్యాక్రాంతానికి గురవుతుంది. తప్పుడు పత్రాలతో తప్పుడు మార్గాల



తొ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేసి పలువురు విఫలమైంన సంఘటనలు తెలిసిందే. స్థలాన్ని కాపాడుకోవడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలంకాగా ఇండ్లు ఆలయాలు వెలిశాయనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారసంతకు ఈ ప్రభుత్వ స్థలం కేటాయించా లని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంత నిర్వాహణ కోసం తాహాశీల్దార్ కార్యాలయం వెనకాల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వాడుకోవాలని మండల వాసులు కోరుతున్నారు. ఈ నెల 21 న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పొన్కల్ గ్రామ పంచాయతీ లో వార సంతకు , రోజు వారి సంతకు 2022-23 సంవత్సరం కు గాను వేలానికి పంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐతే ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని స్థలానికి సంబంధించిన అంశాలపై తగిన నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గేట్ ఆలిండియా ఫస్ట్ ర్యాంకర్ మాచర్ల ప్రణీత్ కుమార్ ను సన్మానించిన టీఆర్ఎస్ మహిళ సఅధ్యక్షురాలు మల్లేశ్వరి



మధిర మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారంం నాడు విడుదల అయిన గేట్ 2022 ఫలితాలలో ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఆలిండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన మధిర పట్టణ వాసిమాచర్ల శ్రీనివాస్ ,రమారమణి దంపతుల కుమారుడు ప్రణీత్ కుమార్ ను మధిరలోని వారి నివాసంలో ఈరోజు ఉదయం పుష్పగుచ్ఛెమ్ ఇచ్చి,శాలువా కప్పి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసి మరింత ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆశీర్వదించిన టిఆర్ఎస్ పార్టీ మధిర పట్టణ మహిళ అధ్యక్షురాలు ముద్దిశెట్టి మల్లేశ్వరి, ఉపాధ్యక్షురాలు కర్నాటి పద్మావతి, పార్టీ మహిళా నాయకురాలు బండి ప్రశాంతి.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్, జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత

జగిత్యాల, మార్చి, 19 ( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 20 మంది ఆడపడుచులకు కళ్యా



ణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 20 లక్షల 2వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, ఎఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, పిఎసిఎస్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, రైతు బంధు జిల్లా కన్వీనర్ బాల ముకుందం, రైతు బంధు మండల కన్వీనర్లు నక్కల రవీందర్ రెడ్డి, శంకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, రూరల్, అర్బన్ యూత్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శేకర్,సర్పంచులు,ఎంపీటీసీలు,రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలి

**టీడిఓఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్యాల ప్రేమ్ చందర్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం మార్చి 19 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం , ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిర్వహిస్తూ ఈ నెల 28,29 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన సమ్మెను విజయవంతం చేసే ప్రభుత్వానికి హెచ్చరిక పంపించాలని ఏఐటీయూసీ అనుబంధంగా ఉన్న తెలంగాణ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్యాల ప్రేమ్ చందర్ రెడ్డి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ కార్మికులు క్యాబ్ డ్రైవర్స్, ఆటో డ్రైవర్స్, నగరంలో మీటర్ టాక్సీ విధానంతో టాక్సీలు నడిచేలా చూడాలని, మీటర్ టాక్సీ చట్టాన్ని అమలు పరచాలని, ప్రజారవాణా వాహన ధరలను నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 61/66 సవరణలు చేస్తూ, మీటర్ టాక్సీ, క్యాబ్, ట్రావెల్స్, అప్ బెస్ట్ వాహనాలకు వర్తించేలా చూడాలని కోరుతూ, అనుగుణంగా ధరల పట్టిక తీసుకురావాలని కోరడం జరిగింది, బ్యాడ్జి కలిగిన ప్రతి డ్రైవర్ కు ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, ఇతర రాష్ట్రాల వాహనాలు మహారాష్ట్రకు కొన్ని ప్రముఖ కంపెనీల తో నడుస్తున్న కారణంగా ఇక్కడి డ్రైవర్ల ఆర్థిక విధానాలపై ప్రభావం పడుతున్న కారణంగా తక్షణమే చర్యలు తీసుకోవాలి, రాష్ట్రంలో టాక్సీ ప్లేట్ లో వాహనాలు కాకుండా వైట్ ప్లేట్ వాహనాలు కూడా ప్రజా రవాణా చేస్తున్న కారణంగా ప్రయాణికులకు రక్షణ లేకపోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఆదాయాన్ని కూడా నష్టం ఉంది అదే వృత్తిపై జీవిస్తున్న వారికి భారంగా మారిన కారణంగా వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు, బ్యాడ్జి నెంబర్ రెన్యువల్ ఈ విషయంలో డ్రైవర్లకు కొంత వెసులుబాటు కల్పించాలని కోరారు, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లనురద్దు దిశగా ప్రభుత్వం సహకరించాలనికోరారు, 2019 ఎంవీ యాక్ట్ రద్దు చేయాలని సూచించారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..



ఇబ్రహీంపట్నం మార్చి తేది 19 ప్రజాపాలన ప్రతినిధి : సి ఐ టీ యు ఆధ్వర్యంలో మంచాల మండలం ఆరుట్ల లో సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పి గోపాల్, మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాసే ఎజెండాగా పెట్టుకొని ముందుకు సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాసే విధంగా మూడు లేబర్ కోడ్ బిల్లు తీసుకొచ్చి, పనిగంటల భారం పెంచుతూ ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా బడా పెట్టుబడిదారులకు అమ్మేస్తున్నారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాల్లో ఉన్న ఎల్ఐసి, రైల్వే ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడమే పనిగా పెట్టుకున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు మార్చి 28 ,29 తేదీలలో పెద్దఎత్తున సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కార్మిక లోకానికి విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్త సమ్మెకు మండల పరిధిలోని అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనడం ద్వారా భవిష్యత్తులో కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే విధంగా ముందుకు సాగాలని వారు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బుగ్గ రాములు, రవి, బుచ్చయ్య,గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు అర్జున్, నాగేష్, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు విజయ లక్ష్మి, అమృత, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరణ చెయ్యాలి: ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డికి వినతి



జగిత్యాల, మార్చి 19 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాల నుండి సర్వ శిక్ష అభియాన్లో ఒప్పంద ఉద్యోగులుగా పనిచేస్తున్న వివిధ రకాల ఉద్యోగులను క్రమబద్దీకరణ చేయాలని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు శాసన మండలి సభ్యులు టి.జీవన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, టిపిసిసి సెక్రెటరీ బండ శంకర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నర్సింహా రెడ్డి, ఇతర ఉద్యోగులు పాలుగొన్నారు.

## 3 లక్షల ఎస్టిమేట్ లెటర్ ను అందించిన జడ్పీటీసీ దిరిశాల ప్రమీల..



తల్లాడ, మార్చి 19 (ప్రజా పాలన న్యూస్ ):తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామానికి చెందిన షేక్. మస్తాన్ (పూజారి)కి సీఎం సహాయనిధి నుండి వచ్చిన 3 లక్షల ఎస్టిమేట్ లెటర్ ను శనివారం తల్లాడ జడ్పీటీసీ సభ్యురాలు దిరిశాల ప్రమీల అందించారు. మస్తాన్ కాళ్లకు కీలురాడ్లు వేయాల్సి ఉంది. దీంతో లక్షల్లో ఖర్చు అయ్యే అవకాశం ఉండటంతో ఈ విషయాన్ని జడ్పీటీసీ ప్రమీల, దిరిశాల దాసురావు దంపతులకు తెలపగా వారు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సండ్ర సీఎం సహాయనిధి నుండి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో కీలురాడ్డు నిమిత్తం మూడు లక్షలు ఎస్టిమేట్ లెటర్ ను మంజూరు చేయించారు. ఈ మేరకు గ్రామస్థుల సమక్షంలో జడ్పీటీసీ ప్రమీల మస్తాన్ కు ఆ లెటర్ ను అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, వడ్డే వెంకటేశ్వరరావు(అమెరికా), టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బండి మోహన్ రావు, కొత్తపల్లి పిచ్చయ్య, మనుబ్రహ్మచారి, మనుబోలు నరసింహారావు, దిరిశాల చిన్న నరసింహారావు, రావూరి మంగపతిరావు, అనంతోజు సూరయ్య, యాదవ సంఘం నాయకులు అయితం రాజు, కత్తి రామారావు, హస్తాన్, తాళ్ళూరి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.లి

## గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రవాణా సౌకర్యం



వికారాబాద్ బ్యూరో 19 మార్చి ప్రజాపాలన : గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రవాణా సౌకర్యం కోసం యన్. ఆర్. ఇ. జీ యస్. నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణపు పనులను ఈనెల 31 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా ఇప్పటి వరకు చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణపు పనులు, వాటికి సంబంధించిన చెల్లింపులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రూ.30.69 కోట్ల యన్. ఆర్. ఇ. జీ యస్. నిధులతో గ్రామీణ ప్రాంతాలలో 732 సీసీ రోడ్ల నిర్మాణపు పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటి వరకు 353 సీసీ రోడ్ల నిర్మాణపు పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 379 పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నవని తెలిపారు. నిధులు ల్యాప్స్ కాకుండా సెలవు దినాలలో కూడా పని చేసి ఇట్టి పనులను ఈ నెల 31 వరకు పూర్తి చేయాలన్నారు. పురోగతిలో ఉన్న పనులకు సంబంధించిన నివేదికలను ఈనెల 23 వరకు కలెక్టర్ కు సమర్పించాలని తెలిపారు. నిధుల సద్వినియోగం కొరకు చేపట్టిన పనులకు సంబంధించిన ఎఫ్ టిఒ లను వెంటనే ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ఇట్టి పనుల పురోగతిపై గూగుల్ మీట్ ద్వారా సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ లు ఎఈ లు తదితరులు పాల్గొన్నారు.

## మేకవనంపల్లిలో ఘనంగా హెూళీ సంబరాలు

**సర్పంచ్ పట్లోళ్ళ శశివర్ధన్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 19 మార్చి ప్రజాపాలన : సామాజిక సమైక్యతను, సమిష్టి భావనను హెూలీ పండుగ వ్యక్తీకరిస్తుందని మేకవనంపల్లి సర్పంచ్ పట్లోళ్ళ శశిధర్ రెడ్డి అన్నారు. ఫాల్గుణ, చైత్రమాసాల సంధికాలంలో జరుపుకొనే ఈ పండుగ విశేషాలను భవిష్య, నారద పురాణాలతో పాటు గాథా సప్తశతి, మాళవికాగ్నిమిత్రం, నాగావళి వంటి గ్రంథాలు పేర్కొన్నాయి. వసంతోత్సవం, మధూత్సవం, మదనోత్సవం, కాముని పున్నమి, డోలోత్సవం, శ్రీకృష్ణగోపికా ప్రేమోత్సవంగా 'హెూలీ'ని వ్యవహరిస్తారని వివరించారు. తపస్సును భగ్నం చేసిన మన్మథుణ్ని, ఈశ్వరుడు తన మూడో కన్ను తెరిచి ఫాల్గుణ పౌర్ణమినాడే భస్మం చేశాడని శివమహా పురాణం పేర్కొంది. ఈ ఘట్టమే కుమారసంభవానికి, తారకాసుర సంహారానికి ప్రాతిపదిక! అగ్ని సైతం దహించలేని మహాశక్తిమంతురాలైన హెూలిక, హిరణ్యకశిపుడి సోదరి. హరి స్మరణ వీడని తన కుమారుడిని, ఆమె ఒడిలో కూర్చోబెట్టుకుని అగ్నిప్రవేశం చేయమని హిరణ్యకశిపుడు తన సోదరిని ఆదేశిస్తాడు. హరి భక్తుడైన ప్రహ్లాదుడి స్పర్శవల్ల హెూలిక శక్తి పూర్తిగా క్షీణించి, ఆమె అగ్నికి ఆహుతి అవుతుంది. ప్రహ్లాదుడు అగ్ని కీలల నుంచి క్షేమంగా బయటకు వస్తాడు. అలా, హెూలిక దగ్ధం అయినా ఫాల్గుణ పౌర్ణమినే, ప్రహ్లాద పౌర్ణమి అంటారు. కృతయుగంలో 'దుంధ' అనే రాక్షసి అంతానికి ప్రజలు ఆనందోత్సాహాలతో హెూలీ జరుపుకొనే సంప్రదాయం ఏర్పడిందని 'చండీతంత్రం' వివరించింది. మేకవనంపల్లి గ్రామ యువకులతో కలిసి హెూళీ సంబరాలలో పాల్గొన్నారు. ప్రకృతి సహజసిద్ధమైన రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఆనందాల హరివిల్లుగా జరుపుకున్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహార్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## "ప్రకృతిలో"

బి. శ్రీరాములు, XII-6 (Com)

కం॥ "కిల కిల" యను రావముతో
కులుకుచు సంగీత సుధను కోమల గళమున్,
కలిగిన ఖగములు పలుతా
వుల కందించుచు నెగసెను నుడు మార్గమునన్.

కం॥ మందచలనంబుతో చని
సుందరమౌ ప్రకృతికి తన శోణిత వర్ణం
బందిన కరముల జాచుచు
నందించుచు నుండె సూర్యుడా శీస్సులిలన్.

కం॥ సుందరమైనది సంధ్యా
సౌందర్య మదంత లోన చాటై ప్రకృతిన్,
సుందరిని పతియు కౌగిట
బంధించిన తెఱగు దోప బంధించె నిరుల్.

కం॥ చల్లని వాయువు భూమిపై
మెల్లగ వీవగ నలసిన మృగములు, మనుజుల్,
నల్లరుల నన్ని మఱచియు
నుల్లాసము పొందునప్పు డుత్తమ రాత్రిన్.

*(స్రవంతి గేయ సంపుటి జనవరి 1967, ప్రచురణ : ప్రభుత్వ, బహుళార్థ సాధకోన్నత పాఠశాల జగిత్యాల, ప్రధానోపాధ్యాయులు జి.ఆర్. నరసయ్య, బి.ఎ., బి.ఇడి, కార్యదర్శి ఆర్ పుల్లయ్య, బి.ఎ., సంపాదకుడు కుమార్ ఎ. రాజరెడ్డి, XII - 5)*

## "నగ్న సత్యాలు"

యం. లక్ష్మణ రావు, XII-4 (B.P.C)

పూరిగుడిసెల్లో, చెట్టు నీడల్లో,
కట్ట బట్టలేక, నోట బెట్ట బుక్కలేక,
అలమటించు వారు కొందరు.
బంగారపు మేడల్లో, సింగారపు మిద్దెల్లో,
రాజులై, భోగపు మోజులై,
వైభవముగ నుండువారు కొందరు.

దేశ గౌరవమ్మును.
సోదర జీవనమ్మును,
మంట గలుపువారు కొందరు.
దేశముకై ప్రాణమ్మును,
జన్మ భూమికి సర్వమ్మును,
ధార పోయువారు కొందరు.

కలరో లేరో ఆ యుగంబున,
కలిగిరి చాలా యీ యుగంబున,
నరరూప దానవులు కొందరు.
ఉండిరో లేరో ఆ కాలమ్మున,
ఉన్నా రెట్లో యీ కాలమ్మున,
మనుజరూప మాధవులు కొందరు.

ఇవి నగ్న సత్యాలు,
ఇవి నిత్య సత్యాలు.

భీమనాతి ప్రభాకర్, బల్వంతాపూర్ సదానందరెడ్డి, మ్యానపురి రాజనర్సయ్య బోర్డు పరీక్షలకు ప్రిపేర్ కావడంకోసం స్టడీరూం అంటూ ప్రత్యేకంగా ఒక రూమ్ కిరాయికి తీసుకొని చదువుకునేవారు. వాళ్ళది బైపిసి. మాది కామర్స్. కనుక కామర్స్ వాళ్లం ఉప్పులంచ శంకర్, గుండేటి రాజలింగం, అనుమాండ్ల రాజలింగం తదితరులం పెరండ్లలోని చెట్లల్లోకి వెళ్లి చెట్టు కొమ్మల్లో నీడ వచ్చేట్టు చూసుకొని చెట్ల కొమ్మల్లో కూర్చుని చదువుకునేవాళ్లం. ఏమేం బట్టీ పట్టినామో చర్చించుకునేవాళ్లం. తెలుగు, హిందీ, ఇంగ్లీషు మూడు సబ్జెక్టులు అందరికీ ఒకటే గనుక ప్రభాకర్, రామస్వామి, సదానందరెడ్డి, రాజనర్సయ్యతో కూడా చర్చించుకునేవాళ్లం. పోటీ పడేవాళ్లం.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# కేసిఆర్ ను మళ్లీ ఆశీర్వదించాలి



మధిర మార్చి 19 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పలు కార్యక్రమాలు ప్రారంభం విచ్చేసిన ఎంపీకి స్వాగతం పలుకుతూ టిఆర్ఎన్ నాయకులు ప్రారంభోత్సవం ఈ కార్యక్రమం నామ నాగేశ్వరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో అందరు కలిసి పనిచేయాలని రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ ముఖ్యమంత్రిగా చూడటంతోనే మనం అందరం కలిసిజిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు నాయకత్వంలో అందరూ కలిసి పని చేయాలి. ఎంపీ నామా నాగేశ్వరరావు తెలిపారు అదే విధంగారైతు సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని లోక్ సభ పక్ష నేత ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారంమధిర మున్సిపాలిటీ పరిధిలో లోమడుపల్లి గ్రామాల్లో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన రైతు వేదికలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఒకచోట గుమిగూడి మాట్లాడుకునేందుకు మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు వేదికలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు రైతు బాగుండాలి రైతు రాజ్యం కోసమే రైతు బంధు పథకం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ని మళ్లీ ఆశీర్వదించాలని ఆయన కోరారు. సంక్షేమ పథకాలు అమల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని ఆయన అన్నారు. నాకు మధిర అంటే ఎంతో ఇష్టం అని మధిర అభివృద్ధికి తప్పనిసరిగా నిధులు కేటాయిస్తానని ఆయన అన్నారు. కలిసికట్టుగా పనిచేసి ముందుకి కొనసాగుదామని ఆయన కోరారు. ఆయన వెంట జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరావు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత ఎంపిపి మెండెం లలిత వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వ్యవసాయ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు,బొమ్మెర రామ్మూర్తి రంగిశెట్టి కోటేశ్వరరావు చావా వేణుపాల్గొన్నారు.

## భవిష్యత్తు పోరాటాలకు యువత సిద్ధం కావాలి



ఇబ్రహీంపట్నం మార్చి తేది 19 ప్రజాపాలన ప్రతినిధి :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ మరియు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మార్చ్ 23 వ తేదీన స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్ ల 91 వ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు, ఈ సందర్భంగా ప్రచార బైక్ యాత్ర ఇబ్రహీంపట్నం లో 16వ తేదీన ప్రారంభం అయ్యి అబ్దుల్లాపూర్ మెట్టు, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాలు దాటి ఈ రోజు మంచాల మండల%శీ%కు చేరుకుంది ఈ సందర్భంగా , ఎస్ ఎఫ్ ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు భావికడి శంకర్ సిలివేరు రాజు మాట్లాడుతూ ఈ ప్రచార యాత్ర నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు తిరిగి గ్రామాల్లోని విద్యార్థులను యువకులను కలిసి యువత సరైన మార్గం ఎంచుకునే విధంగా భగత్ సింగ్ చరిత్రను యాత్ర వివరిస్తుంది అన్నారు ఈ మంచాల మండలం కేంద్రం ఉద్యమాలకు కేంద్రంగా ఉంది అన్నారు నాటి తెలంగాణ సాయుధ పోరాటం ఈ ప్రాంతంలో దొరలకు బుస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి వేల ఎకరాల భూమిని పంచిన గడ్డ ఈ ప్రాంతం అన్నారు , నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ చరిత్రను పుస్తకాలలో చేర్చాలి అని అన్నారు విద్యార్థి యువకులను మోసం చేసే పనిలో ప్రభుత్వాలు ఉన్నాయ్ ఎన్నికల వేల ఎన్నో గొప్ప మాటలు చెప్పిన గెలిచిన తర్వాత నిమ్మకు నిరేత్తి నట్టు వ్యవహారిస్తున్నాయ్ అని అన్నారు దేశంలో రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ లేక నిరుద్యోగ స్థాయి పెరిగింది అన్నారు ప్రభుత్వాలు బడ్జెట్ లో కూడా ఎక్కువ నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు విద్యారి యువకులు ఈ రక్తదాన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్, జంగయ్య,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చందు నాయక్ డివైఎఫ్ఐ కార్యదర్శి స్వామి, నాయకులు లెనిన్, హఫీజ్ పాషా, సికిందర్, రవీందర్, ప్రహ్లాద్,లింగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## వైయస్ షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్ర కు సంఘీభావం తెలిపిన ఇబ్రహిపటం నాయకులు



ఇబ్రహీంపట్నం మార్చి 19 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర 30వ రోజు భువనగిరి యాదాద్రి జిల్లా బీబీ నగర్ మండలం లో కోన సాగుతున్న పాదయాత్ర సందర్భంగా. వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ముందుగా క్యాంప్ లో వైయస్ షర్మిలను కలిసి అనంతరం పాదయాత్రలో వైయస్ షర్మిల వెంట పాదయాత్ర లో అడుగులో అడుగు వేస్తూ పాదయాత్ర కు సంఘీభావం తెలిపిన ఇబ్రహీం పట్నం నియోజకవర్గ0 నాయకులు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ వైయస్ షర్మిలకు పాదయాత్ర లో ఏ గ్రామానికి వెళ్ళిన వైయస్ షర్మిలను ఆప్యాయంగా పలకరిస్తూ బ్రహ్మ రథం పడుతున్నారు అన్నారు ఏ గ్రామానికి వెళ్లిన వైయస్ షర్మిల కాబోయే ముఖ్యమంత్రి అంటూ ప్రజలు నినాదాలు చేస్తున్నారు వైయస్ షర్మిల పాదయాత్ర లో అలసి పోకుండా ప్రజలను పలకరిస్తూ ఎండను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతూ వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులకు కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని నింపుతుంది అన్నారు రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు వైయస్ షర్మిల ను ఆదరించటం కాయం రాజన్న రాజ్యం వైయస్ షర్మిలకే సాధ్యం తెలంగాణ రాష్టానికి తొలి మహిళా ముఖ్యమంత్రి వైయస్ షర్మిల ప్రమాణ స్వీకారం చేయటం కాయం అన్నారు ఈ కార్యక్రమంలోమంచాల మండలం అధ్యక్షుడునేనవత్ శ్రీనివాస్ నాయక్మంచాల మండలం బిసి సెల్ నాయకుబూర జంగయ్య గౌడ్ఇబ్రహీం పట్నం మండలం యువజన విభాగం నాయకుడుగోరెంకాల నంద కుమార్ ముదిరాజ్బీబీ నగర్ మండలం నాయకులుఅరుణ్ కుమార్ లింగ చారి తదితరులు పాల్గొన్నారు.

## చినజీయర్ స్వామిని అరెస్ట్ చెయ్యాలి

**ఎన్ఎస్ఎఫ్ ,ఎన్ హెచ్ పిఎస్ డిమాండ్**



మంచిర్యాల బ్యూరో, మార్చి 19, ప్రజాపాలన: సమ్మక్క సారక్క దేవతల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చినజీయర్ స్వామి ని వెంటనే అరెస్ట్ చెయ్యాలని,నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్, నేతకాని హక్కుల పోరాట సమితి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులు నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ , నేతకాని సంఘం చెన్నూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కుమ్మరి సుమతి వెంకటస్వామి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో ఆదివాసుల ఆరాధ్యదైవం, ఆదివాసుల ఇలావేల్పు సమ్మక్క సారక్క అని అన్నారు. కల్లు తాగిన మైకం లో ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడితే తెలంగాణ ప్రజలు ఆయనను క్షమించరని హెచ్చరించారు. దేవతలా పేర్లు చెప్పుకొని కోట్లకు కోట్లు ఆడుక్కునే తను , సమ్మక్క సారక్క లపై తప్పుగా మాట్లాడటం తగదని పేర్కొన్నారు. అదేవిదంగా యావత్తు తెలంగాణ ప్రజానీకానికి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ , పాగే లక్ష్మి, దుర్గం అంకు, పాగే రాజక్క, బొరె సాలక్క, దుర్గం బక్కు, దుర్గం బుజ్జి ,దుర్గం సురేష్,కావిరి సురేష్, కుమ్మరి సారయ్య ,దుర్గం కతరసాలు, కొండగుర్ల మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగుల కృషి అభినందనీయం: గ్రామసర్పంచ్ మేడిశెట్టి లీలావతి



మధిర మార్చి 18 19 ప్రజా పాలన ప్రతినిధి: మధిర మండలంలోని మాటూరు ప్రాథమిక పాఠశాల శనివారం నాడు 60 మంది విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందజేసిన మధిర మండల రెవెన్యూ అధికారుల సేవలను మాటూరు గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి కొనియాడారు గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థుల తల్లిదండ్రుల వ్యయప్రయాసలను తగ్గిస్తూ త్వరిత గతిన కుల ధ్రువీకరణ పత్రాలు అందించడం వలన ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవడం సులువు అయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సంగు కృష్ణాంజనేయులు తెలిపారు. అనంతరం కులధ్రువీకరణ పత్రాలను గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి ఎంపిటిసి అడపాల వెంకటేశ్వర్లు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేడిశెట్టి ఉషారాణిల చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునులు పి.వి రమణ, డి కవిత విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో ప్రవేశం కొరకు దరఖాస్తు



వైరా: తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాల మరియు విద్యాలయం (బాలికలు) వైరా 2022-23 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఇంగ్లీష్ మీడియం) ఎంపీసీ బైపీసీ ఎంఇసి గ్రూపుల్లో చేరుటకు ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు విద్యార్థులకు ప్రవేశ పరీక్ష 11-04-22 వరకు ప్రతి ఒక్కరూ రెండు వందల రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోగలరని ఆ 22-05-22న ప్రవేశ పరీక్ష జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ ఎం.లక్ష్మి తెలియజేశారు. పూర్తి వివరాలకు http://tsrjdc.cgg.gov.in వెబ్ సైట్ లో పొందుపరిచిన ఇన్ఫర్మేషన్ బులిటెన్ లో కూడా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 040-24734899, 9490967222, 8008118813, నంబర్లకు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని వారు తెలియజేశారు.

## కొప్పు ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి 19 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం నియోజకవర్గం :పోచారం గ్రామములో కొప్పు ప్రసాద్ మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి గ్రామానికి విచ్చేసి పార్థివ దేహం పై పూలమాలతో నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులను ఓదార్చారు ,ఆర్థిక సహాయం అందజేశారు ,ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధుమిత్రులు యువకుల ఎమ్మెన్నార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు డ్రా పద్ధతిలో ఎంపిక కార్యక్రమం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి: కులాల అభివృద్ధి కొరకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 21న బషీరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 11 గంటలకు డ్రా పద్ధతిలో ఎంపిక కార్యక్రమం జరుగనున్నట్లు బషీరాబాద్ మండల్ అభివృద్ధి అధికారి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు దరఖాస్తు ఆన్ లైన్ లో చేసుకున్న షెడ్యూలు తెగల అభ్యర్థుల కోసం మాల ఎంపిక 2021 22 సంవత్సరానికి రుణాల పంపిణీ కోసం అభ్యర్థులను పద్ధతిలో ఎంపిక చేయడానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిక కోసం డ్రా పద్ధతిలో ఎంపిక చేయడానికి కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు ప్రజా ప్రతినిధులు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

## వెంకీతో 'జాతిరత్నాలు' ఫేం జాక్ పాట్?



టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఎఫ్3 ప్రమోషన్ లో బిజీగా ఉన్నారు. మరోవైపు అతడు తన తొలి వెబ్ సిరీస్ రానా నాయుడు చిత్రీకరణలోను పాల్గొంటున్నాడు. తాజా సమాచారం మేరకు.. మరొక ఆసక్తికర సమాచారం చక్కర్లు కొడుతోంది. తాజా గాసిప్ ప్రకారం.. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ దర్శకత్వంలో వెంకటేష్ ఓ సినిమాలో నటించనున్నారు. రెండు నెలల క్రితం అనుదీప్ చెప్పిన కథను వెంకీ ఓకే చేశాడని గుసగుసలు వినిపించాయి. ఇది కామెడీకం ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఈ చిత్రాన్ని సితార ఎంటర్ టైన్ మెంట్స్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ ను ఇంకా ఎవరూ అధికారికంగా కన్ఫర్మ్ చేయలేదు. అనుదీప్ ప్రస్తుతం శివకార్తికేయన్ తో తెలుగు-తమిళ చిత్రం షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. అతను ప్రస్తుత ప్రాజెక్ట్ పూర్తి చేసిన తర్వాత వెంకటేష్ తో చిత్రం సెట్స్ పైకి వెళ్తుంది. చక్కని కామెడీ టైమింగ్ లో సీనియర్ అయిన వెంకటేష్ తో అంతే గొప్ప ఫన్ రైడ్ తో టైమింగ్ టింజ్ ఉన్న దర్శకుడు అనుదీప్ సినిమా చేస్తే ఎలా ఉంటుందో ఊహించవచ్చు. జంధ్యాల తరహాలో మరో క్లీన్ కామెడీకి అనుదీప్ ప్రయత్నిస్తాడనడంలో సందేహం లేదు. బూతు లేని ఆహ్లాదకరమైన కామెడీతో తెలుగు సినిమాకి మళ్లీ జంధ్యాల డేస్ ని తీసుకురావాలని కోరుకుందాం.

## విజయ్ కూడా రంగంలోకి దిగేస్తున్నాడా?



మన వాళ్లు వరుసగా పాన్ ఇండియా సినిమాలు చేస్తూ మార్కెట్ పరిధిని పెంచుకుంటున్నారు. బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా సినిమాలతో రెడీ అయిపోతున్నారు. అయితే మన వాళ్లకు భిన్నంగా తమిళ హీరోలు మాత్రం తెలుగు మార్కెట్ పై కన్నేయడం ఆసక్తికరంగా మారింది. తెలుగులో ఇప్పటికే సూపర్ స్టార్ రజనీకాంత్ సూర్య కార్తి మంచి మార్కెట్ ని సృష్టించుకున్నారు. కానీ మిగతా హీరోలు మాత్రం ఆ స్థాయిలో మార్కెట్ ని సృష్టించుకోలేకపోతున్నారు. దీంతో తెలుగు తమిళ భాషల్లో ద్విభాషా చిత్రాలు చేయాలని డిసైడ్ అయినట్టుగా కనిపిస్తోంది. ఇప్పటికే ధనుష్ తెలుగు తమిళ భాషల్లో సార్ అనే మూవీని స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇదే దారిలో తమిళ స్టార్ హీరో ఇళయళపతి విజయ్ కూడా త్వరలో ద్వి భాషా చిత్రాన్ని చేయబోతున్నారు. పోలీసోడు మెర్సల్ మాస్టర్ చిత్రాలు తెలుగులో మంచి విజయాల్ని సాధించడంతో విజయ్ కూడా తెలుగు మార్కెట్ పై కన్నేశాడు. ఇందులో భాగంగా స్టార్ డైరెక్టర్ వంశీ పైడిపల్లితో ఓ భారీ ద్వి భాషా చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. శంకర్ - చరణ్ లతో ప్రస్తుతం పాన్ ఇండియా మూవీని నిర్మిస్తున్న స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ ని అధికారికంగా మేకర్స్ ప్రకటించారు కూడా. గత కొన్ని రోజులుగా ఈ చిత్రం త్వరలో సెట్స్ పైకి రాబోతోందంటూ వార్తలు వినిపించాయి. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన అప్ డేట్ ఒకటి బయటికి వచ్చేసింది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ ఫస్ట్ వీక్ లో లాంఛనంగా ప్రారంభించబోతున్నారట. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తయిపోవడంతో దర్శకుడు వంశీ పైడిపల్లి కూడా ఈ భారీ ప్రాజెక్ట్ ని త్వరలో పూర్తి చేయాలనే ఆలోచలో వున్నారట. విజయ్ నటించిన బీస్ట్ ఏప్రిల్ 14న విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో వంశీ పైడిపల్లి మూవీని హీరో విజయ్ స్టార్ట్ చేయాలనుకుంటున్నారట. అన్నీ కుదరడంతో యాక్షన్ ఎంటర్ టైనర్ ని ఏప్రిల్ మొదటి వారంలో లాంఛనంగా ప్రారంభించే అవకాశాలు వున్నట్టుగా తెలిసింది. ఇందులో విజయ్ కి జోడీగా రష్మిక మందన్న నటించే అవకాశం వుందని ప్రకాష్ రాజ్ ఇందులో కీ రోల్ పోషించబోతున్నారట. భారీ బడ్జెట్ తో తెరపైకి రానున్న ఈ మూవీకి సంబంధించిన మరిన్ని విశేషాల్ని నిర్మాత దిల్ రాజు త్వరలోనే అఫీషియల్ గా ప్రకటించబోతున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.

## సర్కారు వారి కోసం సితార పాప ఆటాపాట..!

సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'సర్కారు వారి పాట'. పరశురామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కీర్తీ సురేశ్ హీరోయిన్ గా నటిస్తోంది. సమ్మర్ సీజన్ లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ యాక్షన్ ఎంటర్టైనర్ పై భారీ అంచనాలున్నాయి. మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా మేకర్స్ "సర్కారు వారి పాట" నుంచి 'పెన్నీ' అనే రెండో పాటను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సాంగ్ ప్రోమోని మహేష్ బాబు సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. 'ఎవ్రీ ఎవ్రీ పెన్నీ..' అంటూ వచ్చిన ఈ పాట అభిమానులను ఆకట్టుకుంటోంది. 'పెన్నీ' సాంగ్ ప్రోమోలో మహేష్ బాబు ముద్దుల కూతురు సితార ఘట్టమనేని కనిపించి ఆశ్చర్యపరిచింది. ఆమె ఓ మ్యూజిక్ వీడియో చేయడం ఇదే తొలిసారి. ఇందులో మహేష్ సూపర్ స్టైలిష్ గా.. మునుపటి కంటే మరింత అందంగా కనిపించారు. అంతేకాదు డబ్బు నేపథ్యానికి తగ్గట్టుగా చేతిలో కాయిన్ పట్టుకొని వేసిన స్టెప్పులు అలరిస్తున్నాయి. మరోవైపు సితార క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ - గ్రేస్ ఫుల్ డ్యాన్స్ తో మంత్రముగ్ధులను చేస్తోంది. ఇది కేవలం ప్రోమో మాత్రమే. పూర్తి పాటలో సితార అద్భుతమైన నృత్య కదలికలు కనిపిస్తాయని చిత్ర బృందం చెబుతోంది. ఎస్ఎస్ థమన్ కంపోజ్ చేసిన పెప్పీ డ్యాన్స్ నంబర్ 'పెన్నీ' ఫుల్ సాంగ్ రేపు (మార్చి 20) విడుదల కానుంది. ఈ పాటకు అనంత్ శ్రీరామ్ సాహిత్యం అందించగా.. నకాష్ అజీజ్ ఆలపించారు. ఇప్పటి వరకు 'సర్కారు వారి పాట' నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ - టీజర్ - స్పెషల్ పోస్టర్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడమే కాదు.. సినిమాపై అంచనాలు రెట్టింపు చేశాయి. ఇటీవల వచ్చిన 'కళావతి' పాట చార్ట్ బస్టర్ గా నిలిచి.. యూట్యూబ్ లో 94 మిలియన్లకు పైగా వ్యూస్ తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. 'పెన్నీ..' పాటకి కూడా మంచి స్పందన వస్తుందని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. 'సర్కారు వారి పాట' షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో జరుగుతోంది. సినిమా నిర్మాణ పనులు కూడా తుదిదశకు చేరుకున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ - ఎంటర్టైన్మెంట్ మరియు 14 రీల్స్ ప్లస్ బ్యానర్లపై నవీన్ యెర్నేని - వై. రవిశంకర్ - రామ్ ఆచంట - గోపీచంద్ ఆచంట సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆర్. మది సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రామ్ - లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. 'సర్కారు వారి పాట' చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా మే 12వ తేదీన రిలీజ్ చేయనున్నారు.





## ఈ ఏడాది ప్రభాస్ మరో సర్ ప్రైజ్ ఇస్తారట

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ ఏడాది మరో సర్ ప్రైజ్ ఇవ్వడానికి రెడీ అవుతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. దాదాపు మూడున్నరేళ్ల విరామం తరువాత ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. కొన్ని నెలలుగా వాయిదాపడుతూ వచ్చిన ఈ భారీ విజువల్ వండర్ ఎట్టకేలకు మార్చి 11న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలైంది. ప్రారంభ వసూళ్ల పరంగా దేశ వ్యాప్తంగా సరికొత్త రికార్డులు నమోదు చేసింది. అయితే ఆశించిన స్థాయిలో మాత్రం ఫలితాన్ని రాబట్టలేకపోయిందని అభిమానులు వాపోతున్నారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం విజువల్ వండర్ గా వండర్స్ క్రియేట్ చేసినా కంటెంట్ పరంగా అభిమానులు ఆశించిన స్థాయిలో లేదని ఫీలవుతున్నారట. రిలీజ్ రోజే ఈ చిత్రానికి మిక్స్డ్ టాక్ రావడంతో ఫ్యాన్స్ కొంత నిరుత్సాహానికి గురవుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ ఫలితాన్ని తాము ఊహించలేదని భారీ స్థాయిలో ఊహించుకున్నామని అటున్నారట. ఇదిలా వుంటే బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తున్న ప్రభాస్ సడన్ గా స్పెయిన్ వెళ్లిపోయారు. ప్రభాస్ ఓ మైనర్ సర్జరీ కోసం వెళ్లారని తెలిసింది. ఇటీవల సలార్ షూటింగ్ లో ప్రభాస్ కు స్వల్పగాయమైనట్టుగా వార్తలు వినిపించాయి. అయితే దాని కారణంగా గత కొంత కాలంగా ప్రభాస్ తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారట. ప్రభాస్ గాయాన్ని పరిశీలించిన డాక్టర్లు మైనర్ సర్జరీ అవసరమని చెప్పడంతో ఆయన అందు కోసం స్పెయిన్ కి వెళ్లినట్టుగా తెలిసింది. సర్జరీ అనంతరం ప్రభాస్ త్వరలోనే ఇండియాకు తిరిగి రానున్నారు. ప్రభాస్ తాజాగా యంగ్ డైరెక్టర్ మారుతి డైరెక్షన్ లో ఓ మూవీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదొక హారర్ కామెడీ నేపథ్యంలో సాగే ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని వార్తలు వినిపిస్తున్నాయి. రెండే రెండు షెడ్యూళ్లలో ఈ మూవీని కంప్లీట్ చేయాలని ప్రభాస్ ప్లాన్ చేస్తున్నారట. అంత ఫాస్ట్ గా ఈ ఊవీని పూర్తి చేయాలని ప్లాన్ చేస్తుండటానికి కారణం ఈ మూవీని ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నారట. ప్రభాస్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీస్ సలార్ ఈ ఏడాది రావడం కష్టమే అంటున్నారు. ఇక ఆది పురుష్ వచ్చే ఏడాది జనవరికి రిలీజ్ అని ఇప్పటికే ప్రకటించేశారు. ప్రాజెక్ట్ కె స్పిరిట్ చిత్రాలు ఇప్పట్లో రావడం కష్టమన్నది అందరికి తెలిసిందే. ఇందులో స్పిరిట్ ఇంకా ప్రారంభం కాలేదు. అందుకే మారుతి తో చేయబోతున్న హారర్ కామెడీని రెడు షెడ్యూళ్లలో ఫాస్ట్ గా ముగించేసి ఇదే ఏడాది రిలీజ్ చేసి అభిమానులతో పాటు ప్రేక్షకులని సర్ ప్రైజ్ చేయాలని ప్రభాస్ ప్లాన్ చేస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.



## కశ్మీర్ ఫైల్స్ మీద దుష్ప్రచారం షురూ చేశారోచ్

ఉన్నది ఉన్నట్లుగా తీయలేక.. జరిగిన దారుణ మారణకాండను కళ్లకు కట్టినట్లుగా తీయకుండా.. దాని తీవ్రతను దాదాపు తొంభై శాతం తగ్గించేసి సినిమా తీస్తేనే ఇంత యాగి చేస్తున్నకొందరు.. జరిగింది జరిగినట్లుగా తీస్తే అనలేమవుతారు? మరెంత ఆగమాగం అవుతారో ఒక పట్టాన అర్థం కాని పరిస్థితి. కశ్మీర్ ఫైల్స్ మూవీకి లభిస్తున్న ఆదరణ దేశంలోని కొన్ని వర్గాలకు అస్సలు నచ్చట్లేదు. నిత్యం సిద్ధాంతాల గురించి ఆదర్శాల గురించి మాట్లాడే ఇలాంటి బ్యాచ్.. తామున్న రంగంలో అత్యున్నతస్థాయిలో ఉండి.. అందరిని ప్రభావితం చేసేలా ఉంటారు. ఇలాంటి వారి నోటి నుంచి నిత్యం సమానత్వం.. ప్రజాస్వామ్యం.. లౌకికవాదం.. లాంటి సూడో మాటలు.. సూడో సిద్ధాంతాల్ని నిత్యం వల్లెవేస్తుంటారు. ఇలాంటి బ్యాచ్ కు కశ్మీర్ ఫైల్స్ పెద్ద విషయంగా మొదట్లో అనిపించలేదు. అందుకే.. సినిమా విడుదలైన నాలుగు రోజుల వరకు ఎవరూ ఏమీ మాట్లాడకుండా ఉండిపోయారు. ఎప్పుడైతే ఈ మూవీ ఒక సంచలనంగా మరి.. అందరూ దీని గురించి మాట్లాడుకునే చేయటమే కాదు.. కశ్మీరీ పండిట్లకు జరుగుతున్న అన్యాయం గురించి కన్నీళ్లు పెట్టుకుంటున్న వారెందరో. ఈ అసమాన కదలికను చూసిన కొన్ని శక్తులు.. అస్సలు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే సరికొత్త సిద్ధాంతాన్ని తెర మీద తెచ్చేందుకు గడిచిన నాలుగైదు రోజులుగా పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నారు. తాజాగా ఈ సిద్ధాంతం సిద్ధమైంది. దీని ప్రకారం చూస్తే.. కశ్మీర్ ఫైల్స్ ను ఉన్నది ఉన్నట్లుగా కాకుండా సినిమాను తనకు తోచినట్లుగా దర్శకుడు తీశాడని.. విషయం కంటే కూడా ఎక్కువగా దర్శకుడి 'అతి' ఉందన్న అనవసర వ్యాఖ్యతో పాటు.. వాస్తవానికి మించిన కల్పితాలు.. అనత్యాలే ఎక్కువగా చూపించినట్లుగా ప్రచారం చేస్తున్నారు. తమ ప్రచారానికి అనుగుణంగా.. ఈ సినిమాకు రాజకీయ మరకను అంటించేస్తూ.. సరికొత్త కుట్రకు తెర తీస్తున్నారు. తమ వాదనకు బలం చేకూరేలా వారు నిందల్ని ప్రచారం చేస్తున్నారు. ఈ సినిమా టీంను ప్రధాని నరేంద్ర మోడీ పిలిచి.. వారు చేసిన ప్రయత్నాన్ని అభినందిస్తే.. ఈ మూవీ బీజేపీ స్పాన్సర్డ్ సినిమాగా ప్రచారం చేయటం గమనార్హం. ఈ సినిమాకు వస్తున్న అపూర్వ ఆదరణ నేపథ్యంలో.. దీన్ని ఏదోలా చెడగొట్టాలన్న లక్ష్యంతో కొత్త తరహా ప్రచారాన్ని షురూ చేశారు. అలాంటి వారికి బుర్రలో కాస్తంత గుజ్జు ఉందని నమ్మేటోళ్లు..సిద్ధాంతాలు.. ఆదర్శాల పేరుతో సమాజాన్ని.. అమాయకప్రజల్ని తరచూ కన్ఫ్యూజ్ చేసే బ్యాచ్ ఇప్పుడు రంగంలోకి దిగింది. కశ్మీర్ ఫైల్స్ మూవీని వీలైనంత బద్నాం చేసే చర్యలు షురూ అయ్యాయి. మరి.. వీటిని ప్రజలు ఎలా రిసీవ్ చేసుకుంటారన్నది కాలమే డిసైడ్ చేయాలి. ఏమైనా.. సినిమా అద్భుతమైన విజయాన్ని సాధించిన వేళ.. ఏదోలా దాన్ని దెబ్బ తీయటం.. సినిమాను సామాన్య ప్రజలకు దూరం చేయాలన్న కొత్త కమిట్ మెంట్ తో రంగంలోకి దిగిన కుహనా మేధావుల ఆటలు సాగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకుంటే.. రాక రాక వచ్చిన ఒక సినిమాతోనే అంతమై.. చరిత్రలో కప్పేసిన సత్యాలు బయటకు వచ్చే అవకాశమే లేకుండా పోవాలన్నదే లక్ష్యమన్నట్లుగా వారి తీరు ఉందని చెప్పకతప్పదు.





మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

TV MASTER KEY NEWS FOR EQUALITY

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989